తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 07-5-2024 | పేజీల్-12

## బిజెపి పదేళ్ల పాలనలో ఒరిగింది శూన్యం

**దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం దారుణం**
**400 సీట్లు ఇస్తే రాజ్యాంగం మార్చేస్తారు**
**ప్రజలు బిజెపికి ఓటేయదన్నదన్న మంత్రి పొంగులేటి**

ఖమ్మం,మే6: పదేళ్ల పాటు దేశాన్ని పరిపాలించిన బీజేపీ తెలంగాణకు చేసింది ఏమి లేదని.. రాష్ట్రానికి ఇచ్చింది 'గాడిద గుడ్డు' మాత్రమే అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి బిజెపికి ఎందుకు ఓటేయాలని అన్నారు. పదేళ్లలో ఏం చేశారో చెప్పకుంవడా మళ్లీ ఓటంటే ఎలాగని అన్నారు. బిజెపికి, బిఆర్ఎస్‌కు ఓటేస్తే లాభం లేదన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాముల వారిని కూడా బీజేపీ రాజకీయాల్లోకి తెచ్చిందని విమర్శించారు. తలంబ్రాల పేరుతో మరోసారి అధికారంలోకి రావాలని బీజేపీ కలలుకంటోందన్నారు. 400 సీట్లు బీజేపీకి ఇస్తే రాజ్యాంగాన్ని మార్చుతుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చితే రిజర్వేషన్‌లను ఎత్తివేస్తుందని వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నాయకులు నోరు తెరిస్తే పచ్చి అబద్ధం చెప్తారని మంత్రి మండిపడ్డారు. మిగతా 2లో..



## నగరంలో ఎన్నికలకు
# భారీ బందోబస్తు

### కమిషనరేట్ పరిధిలో విధుల్లో 13,500 మంది
### సీపీ శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్,మే6: హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 13,500 మంది పోలీసులు, సీఏపీఎఫ్ నుంచి 13, సీఆర్‌పీఎఫ్ నుంచి 22 కంపెనీలు ఎన్నికల బందోబస్తులో ఉంటారని సీపీ శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. పోలింగ్ రోజు క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ వద్ద సెంట్రల్ బలగాలను వాడుతామన్నారు. అసెంబ్లీ ఎలక్షన్స్‌కి ఇచ్చిన కంటే తక్కువ సెంట్రల్ బలగాలు ఈసారి హైదరాబాద్‌కి వచ్చాయన్నారు. మరిన్ని బలగాలను పంపాలని కోరామన్నారు. పోలింగ్ స్టేషన్స్, పోలింగ్ లొకేషన్స్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీమ్స్ నోటిఫికేషన్ వచ్చిన నుంచి నడుస్తున్నాయని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ పోలీసుల నుంచి క్విక్ రియాక్షన్ టీమ్స్ కూడా పని చేస్తున్నాయని తెలిపారు. 85 మంది ఏసీపీలకు ప్రత్యేక టీమ్స్ ఉన్నాయని శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగతా 2లో..



## అబద్ధాల కోరు మోడీ

### నారాయణ ఘాటు విమర్శలు

హైదరాబాద్,మే6: ప్రధాని మోదీపై సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ విమర్శలు చేశారు. ఆలిని ఏలుకోనోడు దేశాన్ని ఎలా పాలించగలుగుతాడని విమర్శించారు. నరేంద్ర మోడీకి వివాహ వ్యవస్థపై గౌరవం లేదని అన్నారు. తాళి కట్టిన భార్యను వదిలేసినోడు విలువల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మోడీ చెప్పేవన్నీ అబద్ధాలే. అతడిని మించిన అబద్ధాలకోరు మరొకరులేరని ÷ర్ అయ్యారు. అబద్ధాలకోరు మిగతా 2లో..



### నాపై ఎందుకీ వ్యక్తిగత
## దూషణలు

**సిఎం రేవంత్ తీరుపై డికె అరుణ ఆగ్రహం**

**మహబూబ్‌నగర్,మే6:**
సీఎం రేవంత్‌రెడ్డి స్థాయి మరిచి తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని భాజపా ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్‌లోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికల వేళ ప్రజలకిచ్చిన హామీలను సీఎం ఎక్కడా ప్రస్తావించడం లేదని విమర్శించారు. ఓట్ల కోసం మళ్లీ కొత్త కొత్త మాటలతో ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. రేవంత్ వచ్చినప్పుడల్లా నన్ను అవమానించేలా మాట్లాడుతున్నారు. నన్ను చూస్తే ఆయనకు ఎందుకు కడుపు మంట? ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఆయన ఏం చేశారో, ఏం చేస్తారో చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. ఈ తీరును ప్రజలు హర్షించరు. మిగతా 2లో..



## సీతారాం నాయక్‌ను గెలిపించండి

### కాంగ్రెస్ దుష్ప్రచారాలను నమ్మొద్దు
### ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ ధామి

వరంగల్,మే6:
కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్నారు. వారు ఎన్ని విధాలుగా దుష్ప్రచారాలు చేసినా రిజర్వేషన్లు రద్దు కావని అన్నారు. నర్సంపేటలో సోమవారం బీజేపీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై పుష్కర్ సింగ్ దామి తీవ్ర విమర్శలు గుప్పించారు. మిగతా 2లో..

## కేసీఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను
# అవమానించినట్లే

### రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ హరీశ్‌రావు

మెదక్,మే6: మెదక్‌ను అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి నానా మాటలు అంటున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను అవమానించినట్లే. ఈ ఎన్నికల్లో రేవంత్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి అని హరీశ్‌రావు సూచించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. దేశాన్ని పదేండ్లు పాలించిన బీజేపే ప్రజలకు ఏం మేలు చేసిందో చెప్పట్లేదు. 5 నెలల తన పాలనలో ఏం జరిగిందో రేవంత్ రెడ్డి కూడా చెప్పడం లేదు. తెలంగాణ ఏడు మండలాలను ఏపీలో కలిపేందుకు సహకరించిన బీజేపీకి కూడా గుణపాఠం నేర్పాలి. రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీలు అమలు అవుతున్నాయని చెప్పాడు. అవి అమలవుతున్న గ్రామాల్లోనే కాంగ్రెస్ వాళ్లు ఓట్లు అడగండి. అమలుకాని చోట మిగతా 2లో..



# బిజెపి పదేళ్ల పాలనలో ఒరిగింది శూన్యం

మొదటిపేజీ తరువాయి..

అబద్దాల బిజెపిని అధికారానికి దూరం చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను ప్రలోభపెట్టి ఏడు లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. అభివృద్ధి ముసుగు కప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. పదేళ్లపాటు సాగిన ఈ వ్యవహారంతో తెలంగాణ అప్పులకుప్పగా మారిందన్నారు. సిగ్గులేకుండా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను ఆర్థికమంత్రిగా భట్టి విక్రమార్క గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల సొమ్ము లక్షన్నర కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర ఉందని విమర్శించారు. కృష్ణా నీళ్లను ఆంధ్రకు ఇచ్చింది నిజమా కాదా అని ప్రశ్నించారు. కరెంట్ ఒక్క నిమిషం కూడా ఎక్కడా పోలేదని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తరువాత తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కొనసాగిన కరెంట్ విధానమే కొనుసాగుతోందని అన్నారు. తాము ఎక్కడా మార్పు చేయాలన్నారు. అయినా గగ్గోలు పెడుతున్న బిఆర్ఎస్ నేతలను నిలదీయాలన్నారు.

# నగరంలో ఎన్నికలకు భారీ బందోబస్తు

మొదటిపేజీ తరువాయి..

పోలింగ్ రోజు ఈ టీమ్స్ పని చేస్తాయన్నారు. 192 లా అండ్ ఆర్డర్ పికెట్స్ ఏర్పాటు చేస్తామన్నారు పోలింగ్ రోజు పికెట్స్ పని చేస్తాయన్నారు. స్టాం÷-రగ్ రూమ్స్ వద్ద మూడు లేయర్ల బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకూ రూ.18 కోట్ల అక్రమ నగదుని పట్టుకున్నామన్నారు. రూ.12 కోట్ల విలువైన బంగారం, ఇతర వస్తువులను పట్టుకున్నామని నగర సీపీ శ్రీనివాస రెడ్డి తెలిపారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియో.. సోషల్ మీడియాలో సర్కులేషన్‌పై అందిన ఫిర్యాదుపై 27 కేసులు నమోదు చేశామని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేశామన్నారు. ప్రస్తుతం వారు కండిషన్ బెయిల్‌పై బయటికి వచ్చారన్నారు. వాళ్ళ దగ్గర నుంచి సెల్ ఫోన్స్, లాప్‌ట్యాప్స్ సీజ్ చేశామన్నారు. ట్విట్టర్‌కు లెటర్ పెట్టి వివరాలు తెలుసుకున్నామన్నారు. మొదట ఎక్కడి నుంచి స్టార్ట్ అయిందనే వివరాలు వచ్చాయని.. దానిని బట్టి విచారణ జరుపుతున్నామన్నారు. ఇదే కేసులో ఢిల్లీ పోలీసులు మమ్మల్ని కలిశారన్నారు. ఇక్కడ నమోదైన ఎ్గ÷ర్ డీటెయిల్స్ అడిగ్గా.. వారికి కావలసిన వివరాలు అందించామని.. కేసు దర్యాప్తు జరుగుతోందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## నాపై ఎందుకీ వ్యక్తిగత దూషణలు

మొదటిపేజీ తరువాయి..

అదృష్టవశాత్తు రేవంత్ సీఎం అయ్యారు. అధికారంతో విర్రవీగితే కేసీఆర్‌కు పట్టిన గతే పడుతుంది. 60 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న కుటుంబం నాది. తండ్రిని, సోదరుడిని కోల్పోయినా వెనక్కి తగ్గలేదు. మహబూబ్‌నగర్‌లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు నీరందేలా డీపీఆర్ సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులిస్తే... కేంద్రం నుంచి పాలమూరు-రంగారెడ్డికి నిధులు తీసుకొస్తా. ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా పాలమూరు-రంగారెడ్డిపై ముఖ్యమంత్రి సమీక్ష జరపలేదు. ఎన్నికల ముందు ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ ఏమైంది? టెట్, డీఎస్సీ రుసుములు ఎందుకు పెంచారు?' అని డీకే అరుణ విమర్శించారు.

# అబద్ధాల కోరు మోడీ

మొదటిపేజీ తరువాయి..

మోదీని, బీజేపీని ఇంటికి సాగనంపాలని అన్నారు.మతోన్మాద ముసుగులో దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీని ఓడించాలని కోరారు. హిందువులు,మైనార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు బీజేపి నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా దళితులు, మైనార్టీలు, మేధావులపై దాడులు, హత్యలు జరిగాయని అన్నారు. అనేకమంది మేధావులను నిర్బంధించి బీజేపీ ప్రభుత్వం జైల్లో పెట్టించిందని విమర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా, అభివృద్ధి పనులు చేపట్టని బండి సంజయ్ కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. కరీంనగర్ ను అభివృద్ధి చేయని బండి సంజయ్ ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును, ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు.

# కేసీఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను అవమానించినట్లే

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయండి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తప్పుడు హామీ ఇచ్చినందకు కాంగ్రెస్ అధిష్టానం క్షమాపణ చెప్పాలి. వంద రోజుల్లో అమలు చేస్తామంటూ కాంగ్రెస్ రాసిచ్చిన బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. మెదక్ జిల్లా ముద్దుబిడ్డ కేసీఆర్ ఉద్యమాన్ని మెదక్ నుండే ప్రారంభించారు. రాష్ట్రమంతా ఉద్యమం చేపట్టారు. ఓటుతో కాంగ్రెస్, బీజేపీలకు మెదక్ ప్రజలు గుణపాఠం చెబుతారు. బీజేపీ 10 సంవత్సరాల పాలనలో ఆదానీ, అంబానీలకు మేలు చేసింది తప్ప పేదవాడికి చేసిందేమీ లేదు. మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేటలను జిల్లాలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసింది కేసీఆర్. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనం పోగొట్టుకోవడమే. ఉన్న జిల్లాలను పోగొట్టడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తోంది. మెదక్ బీజేపీ అభ్యర్థి గిమ్మిక్కులు, ఫేక్ వీడియోలతో ప్రచారం చేయబోతున్నాడు. ఫేక్ వీడియోలు, సోషల్ మీడియాలో బోగస్ ప్రచారాలు ప్రజలు నమ్మొద్దు. తప్పుడు వార్తలపై, బోగస్ సోషల్ మీడియా ప్రచారాలపై పటాన్‌చెరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాం. మెదక్ ప్రజలు నిజాలను గ్రహించి ఓటు వేయాలి అని హరీశ్‌రావు కోరారు.

# సీతారాం నాయక్‌ను గెలిపించండి

మొదటిపేజీ తరువాయి..

మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్ ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది. ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ, రామప్పకు యునెస్కో గుర్తింపును బీజేపీ తెచ్చిందని వివరించారు. సీతారాం నాయక్ పనితీరు మీకు తెలుసునని ఆదివాసీ, గిరిజన ప్రజలకు అండగా ఉంటారని తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతోందని ఉద్ఘాటించారు. దేశాన్ని డిజిటల్ రంగంలో ప్రపంచ దేశాలతో పోటీ పడేలా నిలిపారని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లపై, బీజేపీపై కాంగ్రెస్ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ÷ూంగ్రెస్ పార్టీ కుంభకోణాల పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణ మాఫీ, 6 గ్యారెంటీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. మోసపూరిత హమీలు ?చ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కోరారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిప్పులవాన

మేయిన్ పేజీ తరువాయి..

అవకాశాలున్నాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అటు, ఆదివారం ములుగు జిల్లా భారీ వర్షంతో ప్రజలు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల గాలి వేగానికి ఇళ్ల పైకప్పులు ధ్వంసమయ్యాయి. ఆకస్మిక వర్షాలతో పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. మంగళవారం సిద్ధిపేట, రంగారెడ్డి, భువనగిరి, వికారాబాద్, మహబూబ్ నగర్ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొత్తగూడెం, ఖమ్మం, సిద్ధిపేట, భువనగిరి, హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. బుధ, గురువారాల్లోనూ పలు చోట్ల భారీ, మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. మరోవైపు, ఏపీలోనూ అధిక ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్న క్రమంలో అమరావతి వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ద్రోణి ప్రభావంతో ఈ నెల 7న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, చిత్తూరు, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవొచ్చని తెలిపారు. మిగిలిన చోట్ల తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించారు. ఆది, సోమవారాల్లో కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలతో పాటు గంటకు 40 - 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. అటు, ఇప్పటికే ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల, తిరుపతి సహా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. ఖమ్మంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఉరుములు మెరుపులతో కూడిన వాన వర్షం కురిసింది. బలమైన గాలులు వీయడంతో పట్టణంలో 50కిపైగా కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. 9 ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లకు అంతరాయం కలిగింది. బోనకల్ మండలం పందిళ్లపల్లి వద్ద విద్యుత్ టవర్ కూలిపోయింది. దీంతో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చింతకాని, నాగులవంచలో విద్యుత్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి. కాగా, జిల్లా వ్యాప్తంగా వర్షం కురియడంతో నెలరోజులుగా భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం లభించింది. అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోత కారణంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనం వాతావరణం చల్లబడడంతో ఊరట కలిగింది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి ఐదురోజులపాటు వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేరొన్నది. ఈ మేరకు వివిధ జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మరోవైపు పలు ప్రాంతాల్లో వడగాలులు కొనసాగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. దాంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అకడకడా వర్షం కురిసింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ , వరంగల్, హనుమకొండ, యాదాద్రిభువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబగద్వాల జిల్లాల్లో అకడకడా వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేరొంది. మంగళవారం సిద్ధిపేట, యాదాద్రి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది.

# మధుసూదన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) మే 06 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోనీ విఠలాపూర్ గ్రామపంచాయతీలో బి.అర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు సుమారు 350 మంది గ్రామస్తులు బి.అర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో బి.అర్.ఎస్ పార్టీ సినియర్ నాయకులు పండుగ చెన్నయ్య,అంజయ్య,సు న్నాల వెంకటేష్,గ్రామ పెద్దలు గుండు పెద్ద అంజిలయ్య,యూవకులు సురేష్,చిన్న,బాల్ రాజ్,రవి,అంజయ్య,యాదయ్య,గ్రామ యూవకులు,మహిళలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో కలవడం జరిగింది.ఈ సందర్భంగా మధు-సూదన్,రీతిక్ రెడ్డి,పెంటన్న,మాట్లాడుతూ....పార్లమెంట్ ఎన్నికల్లో నిస్వార్థ ప్రజా నాయకుడు రంజిత్ రెడ్డికి మద్దతుగా





నిలబడి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని వారు కోరారు.దేశ ప్రజాస్వామ్య,రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కాంగ్రెస్ న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని,అందుకోసం చేవెళ్లే ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రంలో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యంలో అత్యంత భారీ మెజారిటీతో చేవెళ్లే కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ అభిమాని,కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు రాజా గోవర్ధన్ రెడ్డి,చౌడాపూర్ సలీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలైంది

ఓటీటీల్లో వెబ్ సిరీస్ లు పాపులర్ అవుతుంటాయి. కానీ ఓటీటీలనే పాపులర్ చేసిన వెబ్ సిరీస్ ది ఫ్యామిలీ మ్యాన్. ఈ సిరీస్ సాధించిన సక్సెస్ ఇండియన్ ఓటీటీ ఇండస్ట్రీ రేంజ్ నే మార్చేసింది. గ్లోబల్ గా హయ్యెస్ట్ రేటింగ్ పొందిన సిరీస్ లలో ఒకటిగా ది ఫ్యామిలీ మ్యాన్ నిలిచింది. తెలుగు దర్శకులు రాజ్ డీకే ఈ సిరీస్ రూపొందించారు. మనోజ్ బాజ్ పాయ్, ప్రియమణి, సమంత కీ రోల్స్ లో నటించిన ది ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ లో ఇప్పటికే రెండు పార్టులు



రాగా..ఇప్పుడు థర్డ్ ఇన్ స్టాల్ మెంట్ ది ఫ్యామిలీ మ్యాన్ 3 సెట్స్ మీదకు వెళ్లింది. ఇవాళే ఈ సిరీస్ కు క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. మొదటి సీజన్ లో టాస్క్ అనే సీక్రెట్ ఏజెన్సీలో హీరో చేరడం, అక్కడ తీరిక లేని పని వల్ల భార్య, పిల్లలకు దూరమవడం, తిరిగి వారికి దగ్గరయ్యేందుకు టాస్క్ ఉద్యోగం వదిలేయడం చూపించారు. సీజన్ 2 లో శ్రీలంక తమిళ రెబల్స్ అంశాన్ని, అప్పటి ఎల్ టీటీఈ ఉగ్రవాదులను టాస్క్ బృదం పట్టుకునేందుకు చేసిన సాహసాలు తెరకెక్కించారు. ఇప్పుడు సీజన్ 3లో ఎలాంటి నేపథ్యాన్ని ఎంచుకున్నారు అనేది ఆసక్తికరంగా మారింది.

# తండాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

## ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ మే 06 ప్రజాజ్యోతి**

బషీరాబాద్ మండలం నీళ్ళపల్లి గ్రామంలో పత్రిక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మరియు ఆర్ టి ఐ మాజీ కమీషనర్ డా.గూగులోత్ శంకర్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు సంక్షేమం కోసం ఏం చేయలేకపోయారు, మోడీ అమిత్ షా నీరుగార్చడానికి భారత రాజ్యాంగం ఆర్టికల్ 448, 25భాగాలు, 12 షెడ్యూల్ ను పవిత్రమైన రాజ్యాంగాన్ని వారు నీరుగార్చాలని చూస్తున్నారు, నరేంద్ర మోడీ భారతదేశ ప్రజలకు జంధన్ ధన్ ధన్ ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తున్నాడు ఎవరికైనా వేశారాఅన్నారు, తాండూర్ నియోజకవర్గంలో సూమరు 120 నుంచి 130 గిరిజన తండాలు ఉన్నాయని ఏ తండా లో చూసిన కాంగ్రెస్ పార్టీ చూసేన అభివృద్ధి కనిపిస్తుందని ఏ తండా లో చూసిన గిరిజన సోదరులందరు కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు.
వివిధ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి గిరిజన సోదరుల అభివృద్ధి కీ పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిస్తే దళితులకు , గిరిజనులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని, బడుగు బలహీన వర్గాలకు మంచి జరగాలంటే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ రావాలని అన్నారు. పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి సునీత సంపత్, రాకేష్ మహారాజ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, కర్ణం పురుషోత్తం, సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# మాటల గారడీతో మోసం చేసిన కాంగ్రెస్

**ప్రజా జ్యోతి సిద్దిపేట కుకునూరుపల్లి :**

కుకునూరు పల్లి గ్రామ ప్రజల 30 ఏళ్ల కల నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మండలాన్ని ఏర్పాటు చేయడం




జరిగిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల కేంద్రములో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి కనిపించడం లేదని, అయితే తిట్లు లేదంటే దేవుడి మీద ఓట్లు మాత్రమే కనిపిస్తున్నాయని, ఐదు నెలల్లో పేదల కోసం ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదని, కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరికీ అరచేతిలో వైకుంఠం చూపించారని విమర్శించారు. గజ్వేల్ లో కాంగ్రెస్ పప్పులు ఉడకలేదని ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ నమ్మలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కానీ నమ్మి ఓటేసినందుకు తెలంగాణ మొత్తాన్ని కాంగ్రెస్ పార్టీ ఆగం చేసిందని తెలిపారు. మాటల గారడీతో ప్రజలను మోసం చేసిన పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజాసేవ కోసం కలెక్టర్ ఉద్యోగాన్ని వదిలేసి వచ్చిన వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**100 కోట్ల సొంత నిధులతో ట్రస్ట్ : వెంకట్రాంరెడ్డి**

పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్నగా మారి ప్రతి నిరుపేద ఆడపిల్ల పెళ్లి ఫంక్షన్ హాల్



లోనే జరుపుకునే విధంగా కేవలం ఒక్క రూపాయికి ఫంక్షన్ హాల్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తానని మాజీ కలెక్టర్ బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి అన్నారు. తన ఉమ్మడి ఆస్తి నుంచి 100 కోట్లు ఖర్చుపెట్టి ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని ఆ ట్రస్టు ద్వారా పేద కుటుంబాలకు చెందిన నిరుపేదలకు ఉన్నత చదువులు చదవడానికి ఫీజులు కట్టడం జరుగుతుందని, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున హైదరాబాద్ కు దీటుగా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఐడీసీ మాజీ చైర్మన్ డా. ఎర్రోల్ల శ్రీనివాస్, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, వైస్ ఎంపీపీ దేవి రవీందర్, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్, నాయకులు మల్లం ఐలయ్య, పిస్క అమరేందర్, జైపాల్ రెడ్డి, ఆకుల భద్రప్ప, పచ్చిమట్ల లక్ష్మణ్ రాజు, చిన్న కిష్టాపూర్ మాజీ సర్పంచ్ కనకయ్య, మంగోల్ మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి

## మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

**రాయపోల్ మే6 ప్రజా జ్యోతి )**

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి ఘన విజయం ఖాయమని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గల్వ సందీప్



రెడ్డి అన్నారు. రాయపోల్ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని ఆయన అన్నారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బొక్క బోర్లా పడ్డారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలు ఇప్పటికీ అందుతున్నాయని. ఇంటింటికి తాగు నీళ్లు, మల్లన్న సాగర్ ప్రాజెక్టు, రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, 2 వేల పించిన్, కేసీఆర్ కిట్ లాంటి ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి కి ప్రజలంతా మద్దతు పలుకుతున్నారన్నారు.గత ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు.గత ఎన్నికలలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా గెలిచిన నెల రోజులలో తన సొంతంగా 100 కోట్ల రూపాయల నిధులతో ట్రస్టు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువకులకు అండగా నిలబడడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ మాయ మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దని అభివృద్ధి చేసే వారికి తమ యొక్క ఓటును వేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో లింగాపూర్ లో బీఆర్ఎస్ కు ఘన విజయం అందించారని, ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు..కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చింతకింది మహేష్ గౌరీ గారి స్వామి చింతకింది స్వామి స్వామి యాదయ్య టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నారాయణఖేడ్ కాంగ్రెస్ గెలుపు తథ్యం

**కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులు: అబ్దుల్ రహీం**

నారాయణ్ ఖేడ్ మే 06(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నారాయణ్ ఖేడ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రహీం



మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీని నారాయణఖేడ్ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై పండరి, కార్యకర్తలు ఎస్ నర్సింలు, వినోద్ పార్టీ శ్రేణులు అభిమానులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు రూ.3 కోట్ల ఫీజు

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ కన్నప్ప సినిమా కోసం రెండు రోజులు షూటింగ్ చేశారు. ఈ రెండు రోజులకు



రోజుకు మూడు కోట్ల రూపాయల చొప్పిన ఆయన నిర్మాత మంచు విష్ణు దగ్గర వసూలు చేసినట్లు తెలుస్తోంది. శివుడిగా ఈ సినిమాలో కనిపించనున్నారు అక్షయ్ కుమార్. ఆయనది కీలక పాత్రే అయినా గెస్ట్ రోల్ గా అక్షయ్ రావడంతో త్వరగానే ముగించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో అక్షయ్ కు సంబంధించిన షూటింగ్ మొత్తం ఫినిష్ చేశారు. పాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న కన్నప్పలో ఇలా గెస్ట్ రోల్స్ చేస్తున్న ఆర్టిస్టుల లిస్టు పెరుగుతూనే ఉంది. ప్రభాస్ నందీశ్వరుడిగా కనిపించనుండగా..ఆదివాసీ తెగ నాయకుడిగా మోహన్ లాల్ నటిస్తున్నారు. మంచు ఫ్యామిలీ పెద్ద దిక్కు మోహన్ బాబు కూడా ఓ గెస్ట్ రోల్ చేస్తున్నారు. ఇలా చాలా పెద్ద ప్యాడింగ్ తో కన్నప్ప రూపొందుతోంది. ముకేష్ కుమార్ సింగ్ డైరెక్షన్ చేస్తున్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్నగా ఉంటా : వెంకట్ రామ్ రెడ్డి

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు బావుల వద్ద 24 గంటలు కరెంటు ఇచ్చారని, ఒక్కరోజు కూడా ఒక మోటార్ కాలలేదని కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదని బావుల వద్ద మోటర్లు



కాలిపోతున్నాయని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లు కేసీఆర్ కరెంటు ఇస్తే.. ఐదు నెలల్లో కాంగ్రెస్ రాగానే కరెంటు పోయిందని, గజ్వేల్ లో, సిద్దిపేటలో బ్రహ్మాండమైన ఆస్పత్రులు నిర్మించడం జరిగిందని బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కిట్ ఇస్తే కాంగ్రెస్ వచ్చాక తొలగించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని అందుకే బీఆర్ఎస్ కి ఓటేసి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**9 నెలల్లో ఫంక్షన్ హాల్ ప్రారంభిస్తా : వెంకటరామిరెడ్డి**

మాజీ కలెక్టర్, బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కొండపాక మండలం కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ తన ఉమ్మడి ఆస్తి నుంచి 100 కోట్లు ఖర్చుపెట్టి ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని, 9 నెలల్లో గజ్వేల్ లో ఫంక్షన్ హాల్ నిర్మించి హరీష్ రావుతో ప్రారంభోత్సవం చేయిస్తానని తెలిపారు. 10 లక్షల ప్రమాద బీమాను ట్రస్టు ద్వారా మెదక్ పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తానని కుటుంబ సభ్యుల సాక్షిగా ప్రమాణం చేశారు.



పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్ననై పెద్దన్న గా మారి ఏ ఆడపిల్ల పెళ్లి కూడా ఇంటి ముందు కాకుండా ఫంక్షన్ హాల్ లోనే జరుపుకునే విధంగా కేవలం ఒక్క రూపాయికి ఫంక్షన్ హాల్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తానని ఆ ట్రస్టు ద్వారా పేద కుటుంబాల చెందిన చదువుకునే నిరుపేదలకు ఉన్న చదువులు చదవడానికి ఫీజులు కట్టడం జరుగుతుందని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే యువతకు నిరుద్యోగులకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున హైదరాబాద్ కు దీటుగా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఐడీసీ మాజీ చైర్మన్ డా. ఏర్రోల్ల శ్రీనివాస్, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ లైబ్రరీ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి అనంతుల అశ్విని ప్రశాంత్,బారాస మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్,ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, బొద్దుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో ఉప్పొంగిన ఉత్సహం

**ఉప్పెనలా కదిలిన జన సందోహం**

**క్యాన్సర్ కన్నా ప్రమాదం కాంగ్రెస్ పార్టీ**

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం**

**బిజెపి ప్రభుత్వం లోనే ముస్లిం సమాజానికి మేలు**

**బిబి పాటిల్ ను గెలిపిద్దాం**

**జహీరాబాద్ ర్యాలీలో ఎమ్మెల్యే రాజాసింగ్**

జహీరాబాద్, మే 06( ప్రజా జ్యోతి న్యూస్ )

దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి



కావాలని పాకిస్తాన్ వారు కోరుకుంటున్నారు అని ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు. ఎవరు వచ్చినా పర్వాలేదు కానీ మోదీ మాత్రం రావద్దని పాకిస్తాన్ వాళ్ళు కోరు కుంటున్నారు. అలాగే కాంగ్రెస్ వాళ్లు కూడా కోరుకుంటున్నారు అంటే కాంగ్రెస్ కు పాకిస్తాన్ కు మధ్య ఉన్న సంబంధం ఏంటో అందరు గమనించ గలరు అని ఆయన పేర్కొన్నారు. జహీరాబాద్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కి ఎమ్మెల్యే రాజా సింగ్, ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్, బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ ర్యాలీతో జనం ఉత్సాహం ఉప్పొంగింది. తండోప తండలుగా ఉప్పెనలా జనం కదలి వచ్చారు. ఈ సందర్భంగా రాజా



సింగ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ క్యాన్సర్ కన్నా ప్రమాదకరమైన పార్టీ అని, ప్రధానమంత్రి మోదీ 15 సంవత్సరాల క్రితమే ఈ కాంగ్రెస్ క్యాన్సర్ కు చికిత్స కనిపెట్టారు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోదిని గద్దె దింపాలని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని కలలు కంటుంది అని ఆ కలలు కలలు గానే మిగిలిపోతాయని ఎద్దేవా చేశారు. ప్రజలంతా ఇప్పుడు జాగృతం అయ్యారు.జో రామ్ కోలాయ హే హం ఉన్కో లయంగి అంటున్నారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే దేశం సర్వ నాశనం అవుతుంది. ఎవరైనా స్వచ్ఛ మైన దేశభక్తుడైన ముస్లిం ఉంటే వారు ఖచ్చితంగా మోడీ కే ఓటు వేస్తారు అని ధీమా వ్యక్తం చేశారు. నిజంగా ముస్లిం సమాజానికి ఏమైనా మేలు జరిగిందంటే అది కేవలం బిజెపి ప్రభుత్వంలోనే అని, నాలుగు శాతం ముస్లింలకు ఇస్తున్నటువంటి అక్రమ రిజర్వేషన్లను కూడా బీసీలకు ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామని అమిత్ షా హామీ ఇవ్వడం జరిగింది అని చెప్పారు. ఒకవేళ మీరు నుదుటన తిలకం ధరించి బయట తిరగాలంటే మోడీని ఓటు వేయాలని, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## డివిజన్ స్థాయిలో అహిళల విద్యార్థుల ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన సదస్సు

**నారాయణ్ ఖేడ్ మే 06(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ పట్టణ పరిధిలో అంబేద్కర్ పూలే సేవ సమితి కార్యాలయంలో సోమవారం రోజు అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం ప్రధాన కార్యదర్శి వై.పండరీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, డివిజన్ నర్సింలు ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వరరావు మరియు జిల్లా కార్యదర్శిగా మొహమ్మద్ గౌస్ చిస్తి ను నియమిస్తూ పత్రికా ప్రకటన తెలపడం జరిగింది, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం ప్రధాన కార్యదర్శి పండరి జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, మాట్లాడుతూ, మండలం పరిధిలో ప్రతి గ్రామాల్లో లోని విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.





నూతనంగా నియమకమైన అంబెడ్కర్ పూలే సేవ సమితి మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగేశ్వరరావు మరియు జిల్లా కార్యదర్శిగా మొహమ్మద్ గౌస్ చిస్తి నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలం పరిధిలో మహిళ, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా, అంబెడ్కర్ పూలె సేవా సమితి యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## ఆహాలో 'గీతాంజలి మళ్లీ వచ్చింది'

అంజలి హీరోయిన్ గా నటించిన 50వ సినిమా గీతాంజలి మళ్లీ వచ్చింది ఆహాలో ప్రీమియర్ కు రెడీ అయ్యింది. ఈ నెల 8వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కు వస్తోంది. గత నెల 11న



ఈ సినిమా థియేటర్స్ లోకి వచ్చింది. థియేటర్స్ లో పెద్దగా ఆదరణ పొందలేదు. రొటీన్ హారర్ కామెడీగా ఈ మూవీకి టాక్ వచ్చింది. ఓటీటీలో హారర్ థ్రిల్లర్ కు ఆదరణ ఉంటుంది కాబట్టి ఈ సినిమాకు ఏదైనా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే ఛాన్స్ ఉంది. గీతాంజలి మళ్లీ వచ్చింది సినిమాలో షకలక శంకర్, వెన్నెల కిషోర్, శ్రీనివాస రెడ్డి, రవిశంకర్, సత్య తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సంగీత మహల్ అనే పాత బంగ్లాలో షూటింగ్ చేసేందుకు వెళ్లిన కొందరు వ్యక్తులకు ఆ బంగ్లాలోని ఆత్మలు భయపెడతాయి. ఆ ఆత్మల గతమేంటి, సంగీత మహల్ చరిత్ర ఏంటనేది మిగిలిన కథ. ఈ చిత్రానికి శివ తుర్లపాటి దర్శకత్వం వహించారు.

## "ఇండియన్ 2కు రామ్ చరణ్ వాయిస్ ఓవర్

కమల్ హాసన్ నటిస్తున్న ఇండియన్ 2 సినిమాకు రామ్ చరణ్ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నారు. ఈ సినిమాలో కమల్ హాసన్



పాత్రను వివరిస్తూ ఆయన వాయిస్ ఓవర్ ఉండనుందని తెలుస్తోంది. ఇండియన్ 2 క్యారెక్టర్ సేనాపతి గురించి చెప్పేందుకు ఓ స్టార్ వాయిస్ కావాలని అనుకున్న దర్శకుడు శంకర్ కు రామ్ చరణ్ బెస్ట్ ఆప్షన్ అనిపించింది. రామ్ చరణ్ తో శంకర్ గేమ్ ఛేంజర్ సినిమా రూపొందిస్తున్నారు. దీంతో రామ్ చరణ్ తోనే ఇండియన్ 2 వాయిస్ ఓవర్ చెప్పించారు శంకర్. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు కూడా రామ్ చరణ్ అతిథిగా వెళ్లనున్నారు. ఈ పాన్ ఇండియా మూవీని లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో నిర్మించింది. కాజల్ అగర్వాల్, ఎస్ జె సూర్య, ప్రియ భవానీ శంకర్, రకుల్ ప్రీత్ సింగ్ కీ రోల్స్ చేస్తున్నారు. ఈ సినిమా జూన్ లో రిలీజ్ అనుకున్నా..అది వాయిదా పడినట్లు తెలుస్తోంది.

# కారు గుర్తుకు ఓటేసి వెంకట్ రాం రెడ్డిని గెలిపించాలి

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి

**కొల్చారం ప్రజాజ్యోతి :** బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రాం రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని .హామీలు ఇచ్చి గద్దెనెక్కిన అమలు చేయని కాంగ్రెస్ కు ఓటేందుకేయ్యాలని నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. సోమవారం కొల్చారం మండలంలోని కొంగోడు, నాయిని జలాల్ పుర్, అంసానిపల్లి, వెంకటాపూర్, పోతం శెట్టి పల్లి తదితర గ్రామాలలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గౌరీశంకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి కి మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు లేవని 200 పెన్షన్ రెండు వేలకు పెంచారని రైతుబంధు రైతు బీమా ఇంటింటికి నల్ల కనెక్షన్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కరెంట్ కష్టాలు మొదలయ్యాయని బోరు మోటర్లు కాలిపోతున్నాయని పంటకు మద్దతు ధర లేదని 500 రూపాయల అదనపు బోనస్ మాటలకే పరిమితమైందని అన్నారు బిజెపి పార్టీ మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని బిజెపి పార్టీని నమ్ముకుంటే ఇబ్బంది పాలవుతారని అన్నారు తదనంతరం మీడియా సమావేశంలో సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజకీయ స్వార్థంతో పార్టీ వీడిన వారికి మేము వ్యతిరేకం కాదని వారి వ్యక్తిగత విషయమని బిఆర్ఎస్ పార్టీలో ఉన్న వారిని పార్టీ మారాలని మీరు బిజినెస్ లు ఎలా చేసుకుంటారో మేము చూస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విధమైన ఇబ్బందులకు గురి చేస్తే మేము కూడా అదే బాటలో నడవవలసి వస్తుందని అన్నారు కార్యకర్తకు అయినా నాయకులకైనా ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు . కార్యక్రమంలో ఎంపీపీ మంజులా కాశీనాథ్, జడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, బిఆర్ఎస్ యువత విభాగ అధ్యక్షులు సంతోష్ రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్, మాజీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎంపీటీసీలు ఉదయ



వేమారెడ్డి, భాగ్యలక్ష్మి సిద్ధిరాములు మాజీ సర్పంచులు ఉమా రాజా గౌడ్ చిట్యాల యాదయ్య కొమ్ముల యాదా గౌడ్ బిఆర్ఎస్ యువ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఎండుగుల కృష్ణ మండల ప్రచార కార్యదర్శి సోమ నర్సింలు గ్రామ అధ్యక్షులు దుర్గ ప్రసాద్ గౌడ్, ఆంజనేయులు రవీందర్ సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అదే ధనుష్ ప్రత్యేకత

ఎలాంటి పాత్రలు చేసేందుకైన్నా తమిళ హీరోలు ముందుంటారు. మన హీరోలు అలాంటి క్యారెక్టర్స్ గురించి ఆలోచించే సాహసం కూడా చేయలేరు. అడుక్కునే వాడి క్యారెక్టర్



చేయాలి అని మన హీరోల్లో ఎవరైనా దర్శకులు అప్రోచ్ కాగలరా. కానీ ధనుష్ లాంటి తమిళ హీరోలు ఈ తరహా క్యారెక్టర్స్ చేసేందుకు ముందుకొస్తారు.

దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న కుబేరలో ధనుష్ బెగ్గర్ గా కనిపించనున్నాడనే వార్త గతంలోనే బయటకు వచ్చి సెన్సేషన్ అయ్యింది.

రీసెంట్ గా ముంబైలో ఈ సినిమా షూటింగ్ చేశారు. దాదాపు పది గంటల పాటు ముంబై డంపింగ్ యార్డ్ లో షూటింగ్ జరిపారట. డంపింగ్ యార్డ్ లో ఉండే దుర్వాసన భరిస్తూనే అంత సేపూ షూటింగ్ లో పాల్గొన్నాడు ధనుష్. నటుడిగా అతని డెడికేషన్ ను ఈ ఇన్సిడెంట్ చూపిస్తోంది.

ముంబై మురికివాడ దారావి నేపథ్యంతో కుబేరను తెరకెక్కిస్తున్నారు శేఖర్ కమ్ముల. ఇందులో నాగార్జున పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. రశ్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది.



# ఆ పొరపాటుకు బాధపడుతోందట

బ్యూటీ కాంటెస్ట్ లో మిస్ వరల్డ్ కిరీటం గెల్చుకున్న మానుషీ చిల్లర్ కు ఫిలిం ఇండస్ట్రీలో మాత్రం కలిసి రావడం లేదు. సామ్రాట్ పృథ్వీరాజ్ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ నాయికకు వరుస ఫ్లాప్స్ వస్తున్నాయి. వరుణ్ తేజ్ సరసన నటించిన ఆపరేషన్ వాలెంటైన్ ఫెయిల్యూర్ తో హ్యాట్రిక్ ఫ్లాప్స్ అందుకుంది మానుషీ. అయితే ఆమె కెరీర్ ప్రారంభంలోనే ఓ సూపర్ హిట్ సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. అయితే ఆ సినిమా గురించి పూర్తిగా తెలుసుకోక ఆ ప్రాజెక్ట్ ను రిజెక్ట్ చేసింది మానుషీ. ఆ సినిమాను అర్జున్ రెడ్డి హిందీ రీమేక్ కబీర్ సింగ్. షాహిద్ కపూర్ హీరోగా నటించిన ఈ సినిమా బాలీవుడ్ లో బ్లాక్ బస్టర్ అయ్యింది. ఈ సినిమాలో ఫస్ట్ హీరోయిన్ గా మానుషీని సంప్రదించారు దర్శకుడు సందీప్ వంగా. అయితే ఇదేదో చిన్న సినిమా అనుకున్న మానుషీ ఆ ప్రాజెక్ట్ రిజెక్ట్ చేసింది. ఆ తర్వాత అందులో షాహిద్ హీరో అని ఆమెకు తెలిసిందట



## 'భలే ఉన్నాడే' టీజర్ రిలీజ్

రొమాంటిక్ బాయ్ ఫ్రెండ్ ను కోరుకునే అమ్మాయి..అమ్మాయిలంటే ఆమడ దూరం ఉండే అబ్బాయిని ఇష్టపడితే ఆ లవ్ స్టోరీ ఎలా సాగింది అనే పాయింట్ తో తెరకెక్కిన సినిమా భలే ఉన్నాడే. రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఈ చిత్రంతో మనీషా కందుకూర్ హీరోయిన్ గా హీరోయిన్ గా పరిచయమవుతోంది. మారుతి టీమ్ ప్రొడక్ట్ తో కలిసి ఎన్వీ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. జె శివసాయి వర్ధన్ దర్శకుడు. భలే ఉన్నాడే టీజర్ లో ఆకట్టుకుంది. ఈ టీజర్ లో రాజ్ తరుణ్ పెళ్లిల్లో అమ్మాయిలకు చీరలు కట్టే ప్రొఫెషన్ లో ఉంటాడు. ఇలాంటివాళ్లు నార్త్ ఇండియాలో, సినిమా ఇండస్ట్రీలో ఉంటారు. వాళ్లు హీరోయిన్స్ కు, మోడల్స్ కు, పెళ్లి కూతర్లకు చీరలు అందంగా కడుతుంటారు. ఇలాంటి క్యారెక్టర్ లో రాజ్ తరుణ్ నటించాడు. హీరోయిన్ తనకు అన్ని పనులు భర్తే చేసి పెట్టాలని, అతనితో ముగ్గురు పిల్లల్ని కనాలని చెబుతుంది. రొమాన్స్ అంటే పడని హీరోతో, రొమాన్స్ కోరుకునే హీరోయిన్ దగ్గరయ్యేందుకు చేసిన ప్రయత్నాలతో ఫన్నీగా టీజర్ సాగింది.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ద్వారానే సాధ్యం



**చేర్యాల ప్రజాజ్యోతి :** ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. ఆకునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండి. హైమద్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్ ల ఆధ్వర్యంలో సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి 10 సంవత్సరాల పాలనలో ఈ దేశానికి చేసింది శూన్యమని, రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలు కలగానే మిగిలాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్మేస్తూ భద్రత లేకుండా చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని తీవ్రంగా సంక్షోభంలోకి నెట్టివేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో కెసిఆర్ దొర అహంకారంతో ఒంటెద్దు పోకడతో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టివేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నియంతలా వ్యవహరించిన బీఆర్ఎస్ బిజెపిలను చిత్తుగా ఓడించి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎర్రోళ్ల మల్లయ్య, తోళ్ల వేణు, అమరగొండ మల్లేష్, తాటికొండ సుభాష్, డప్పు రాజేందర్, పొడాల శివ, పెద్దముత్తని పోషయ్య, పెద్దముత్తని చందు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాడిపల్లి ఫౌండేషన్

# చైర్మన్ రఘువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణంలో బాలల ఆశ్రమంలో సోమవారం గాడిపల్లి ఫౌండేషన్ చైర్మన్ రఘు వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు కొలను నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిల్లలతో కేక్ కటింగ్ చేసి అనంతరం భోజనం పెట్టించారు. ఈ సందర్భంగా పిల్లలకు బిస్కెట్లను అందజేశారు, కార్యక్రమం లో కొలన్ నరేష్ పంగ ప్రసాద్ పొడి శెట్టి కిషన్ కేమ్మసారం శేఖర్ కొండం సంజీవ్ కుమార్ సందులాపురం ప్రసాద్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దెడలో బీజేపీ ఇంటింటి ప్రచారం

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** మెదక్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రఘునందన్ రావుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి శ్రేణులు ఓటర్లను కోరారు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో మాధవనేని రఘునందన్ రావుకి మద్దతుగా సోమవారం బీజేపీ శ్రేణులు దుద్దెడ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గడపగడప తిరుగుతూ బీజేపీకి ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ వల్లే దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు. కార్యక్రమంలో అనిల్ యాదవ్, శ్రీకాంత్, మహేందర్ బాలు తదితరులు పాల్గొన్నారు.



# కమలం కండ్వాలు కాపుకొన బిఆర్ఎస్ నాయకులు



**బంట్వారం మే 6 ప్రజా జ్యోతి** వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ నరేంధర్ మోడీ చేసిన సంశేమ పథకాలను గొర్తించి కోఆర్డినేటర్ "వడ్లనందు" ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు నారాయణరావు పచారియ, రాజస్థాన్ ఎమ్మెల్యే చరణ్ సింగ్ పురోహిత్, జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన మద్వాపూర్ మాజీ సర్పంచ్ గోవింద్ రెడ్డి, బంట్వారం మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు ప్రశాంతి శరణరెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు వెంకటేశం గౌడ్, మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, బీజేవైఎం కో కన్వీనర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార హోరు.. సమావేశాల జోరు



**యాలాల్ మే 6 ప్రజా జ్యోతి** పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని యాలాల మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు భీమప్ప అన్నారు. సోమవారం మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో ఎంపీటీసీ మాణిక్యమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్ తో కలిసి ఉపాధి హామీ కూలీలకు అల్పాహారంగా పండ్లను పంచిపెట్టడంతో పాటు చల్లని నీటి సౌకర్యాన్ని కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు ప్రతి పేద ఇంటికి చేరుతున్నాయన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మరిన్ని సంక్షేమ పథకాలను పేదల చెంతకు తీసుక వెళ్లలేక పోయామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయనున్నామన్నారు. ఉచిత కరెంటు అమలు మార్చి నుండి చేయడానికి పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాండూరు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రతి గ్రామ అభివృద్ధి కోసం నిధులను అందిస్తున్నారన్నారు. అక్కంపల్లి అభివృద్ధికి నిధులను, జుంటుపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి త్వరలో అందిస్తామన్నారు. ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉపాధి హామీ కూలీలకు రూ.400 రోజుకూలిని అందిస్తామన్నారు. ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక ఎంపీ స్థానాలను అందించాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో... రామచందర్, బాలప్ప, వెంకటయ్య, తిరుమలయ్య, ఆశప్ప, మల్లప్ప, నగేష్, భూషణ్, బీములులక్ష్మప్ప రాములు మల్లేశం, మొగులప్ప, కిష్టప్ప,బసప్ప తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**కొడంగల్ మే 6 ప్రజా జ్యోతి న్యూస్** వికారాబాద్ జిల్లా 72 కొడంగల్ నియోజకవర్గం 11- మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఇవిఏంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సోమవారం పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన కమిషనింగ్ కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఉమ్మడి కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం కు సంబంధించి ఇ వి ఏం స్ట్రాంగ్ రూమ్ సెంటర్ లో చేపట్టిన కమిషనింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు తగుసూచనలు చేశారు. బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పరిశీలించారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు . పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ పూర్తి చేయాలనీ సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. అనంతరం అదే కళాశాల లో ఏర్పాటు చేసిన పేసిలిటేషన్ కేంద్రం లో జరుగుతున్న పోస్టల్ బ్యాలట్ కార్యక్రమాన్ని పరిశీలించారు. తధనంతరం ఓ పి ఓ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో పాల్గొని పోలింగ్ కేంద్రం లో నిర్వహించాల్సిన విధుల




పై పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ మొదలు పెట్టడం, 17 సి, పి ఓ డైరీ రాయడం, పోలింగ్ ప్రాసెస్ పై పలు సూచనలు చేశారు.అదేవిదంగా 243,244 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.ఓటరు సమాచార స్లిప్ల పంపిణీ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్, తహసీల్దార్ విజయకుమార్, ఏం ఆర్ ఓ లు శ్రీనివాస్, దానయ్య పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పద్మావతి ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోథీ మాత్రమే సమగ్రమైన సుస్థిరమైన సమర్థవంతమైన పాలన



**మోమిన్ పేట్ మే 6 ( ప్రజా జ్యోతి** మోమిన్ పేట్ మండల్ మురంగపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరినట్లు బిజెపి జిల్లా సీనియర్ నాయకులు సాయి భుజంగ రెడ్డి తెలిపారు మండల పరిధిలోనిమొరం గ పల్లి దుర్గ భవాని ఆలయం సమీపంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి నరసింహారెడ్డి బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉ గ్గేలి మానేయ కాంగ్రెస్ నాయకులు కురువ సంఘం అధ్యక్షులు ఒగ్గు రాజు సీనియర్ నాయకులు పి. కృష్ణారెడ్డి వారి అనుచరుల 100 మంది నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరారు వారికి పార్టీలోకి ఆహ్వానించి బిజెపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలన నచ్చి పార్టీలోకి వచ్చామన్నారు బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు మళ్లీ నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి సిద్ధారెడ్డి మానయ్య బాల్రాజ్ ప్రభాకర్ రెడ్డి రాములు సుభాన్ రెడ్డి దయాకర్ మహి తదితరులు పాల్గొన్నారు.

## జోరు అందుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**కొడంగల్ మే 6 ప్రజా జ్యోతి న్యూస్::** పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది కొడంగల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ ప్రకాష్ రాజ్ తెలిపారు, కొడంగల్ మండలం లో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓట్లు వేసి గెలిపించి అభివృద్ధిలో భాగం కావాలని సూచించారు, రాష్ట్రంలో కేంద్రంలో ఒకే ప్రభుత్వం ఉ ంటే కొండంత అభివృద్ధి చేసుకోవచ్చని అందునా మన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారని ప్రజలకు విడమర్చి చెబుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి ఆనంద్ రెడ్డి, అంబయ్య గౌడ్ , సాయిలు , వెంకటయ్య , ఫయాజ్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యాత్మక పోలింగ్
## కేంద్రాలను పరిశీలించిన వికారాబాద్ డిఎస్పి

**ధారూర్ మే 06(ప్రజా జ్యోతి)** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,సోమవారం నాడు పరిశీలించారు.డిఎస్పి వెంబడి వికారాబాద్ రూరల్ సీఐ రామకృష్ణ,ధారూర్ ఎస్ఐ, వేణుగోపాల్ గౌడ్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరిక
– కొత్తూరులో సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో హస్తం హవా..!
– కాంగ్రెస్‌లోకి కడెంపల్లి యాదగిరి గౌడ్, ఎద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యుడు ఆంజనేయులు గౌడ్, తదితరులు



**కొత్తూరు మే 06 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలో ప్రస్తుతం హస్తం హవా కొనసాగుతోంది.కాంగ్రెస్ పార్టీలో మున్సిపాలిటీ ముఖ్యమైన నేతలు కార్యకర్తలు కాంగ్రెస్ వైపు దౌడు తీస్తున్నారు.కడెంపల్లి యాదగిరి గౌడ్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యుడు ఆంజనేయులు గౌడ్, నరసింహ, రామానాయుడు, వెంకటేష్, బాలు, మురళి, భగవాన్, రాజేష్, రామకృష్ణ, శాంత, తదితర నాయకులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్ సమక్షంలో పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల వరకు మున్సిపాలిటీ మొత్తం కాంగ్రెస్ వైపు ఉ ంటుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో వంశీ చంద్ రెడ్డి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కమ్మరి జయమ్మ జనార్ధన్ చారి, కరోళ్ళ సురేందర్, చిలకమర్రి నరసింహ, చింత సాయి తేజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# అందరి నోట మోడీ మాట

– చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగరవేస్తాం
– విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే మా లక్ష్యం
– గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు వడ్డే శ్రీనివాస్, గ్రామ ఇన్చార్జ్ మణికంఠ రెడ్డి



**ధారూర్ మే 06(ప్రజా జ్యోతి)** అందరి నోట మోడీ మాట చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు వడ్డే శ్రీనివాస్,గ్రామ ఇంచార్జ్ మణికంఠ రెడ్డి లు అన్నారు.మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో సోమవారం నాడు ఎన్నికలలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికలలో నాయకులందరూ సైనికులుగా పనిచేసే మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానిని చేయాలని అలాగే రాష్ట్రంలో ఈ యొక్క పథకానికి గ్యారెంటీ లేకుండా పోయిందని భారతదేశానికి నరేంద్ర మోడీ నే గ్యారెంటీ అని వారు అన్నారు.గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేశారని ప్రజలు కాంగ్రెస్,బిఆర్ ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని ప్రస్తుతం రాష్ట్రంలో నరేంద్ర మోడీ పవనాలు వేస్తున్నాయని గ్రామం నుండి మండలం నుండి మంచి మెజారిటీ అందించడమే మా లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నామని వారు అన్నారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో నవీన్,రవి,వీరు హరి,.నరేష్,నాగరాజు,అంజి, మధు, వెంకటేష్, ప్రశాంత్, అనిల్, వెంకటేష్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## జోరు అందుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**మోమిన్‌పేట్ మండలు ఎంకేపల్లి గ్రామంలో మే 6 (ప్రజా జ్యోతి )** పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది మోమిన్ పేట్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ శంకరన్న ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం చెరువు కృష్ణ సీనియర్ నాయకుడు దుర్గం చెరువు సత్యనారాయణ సీనియర్ నాయకుడు దుర్గం చెరువు పల్లె ఆనందం మండలం లో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించి అభివృద్ధిలో భాగం కావాలని సూచించారు, రాష్ట్రంలో కేంద్రంలో ఒకే ప్రభుత్వం ఉ ంటే కొండంత అభివృద్ధి చేసుకోవచ్చని అందునా మన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారని ప్రజలకు విడమర్చి చెబుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మోమిన్ పెట్ సీనియర్ నాయకుడ నరువతం రెడ్డి ఎంకేపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ చంద్రయ్య ధనుగరి నర్సింలు. అనిల్ కుమార్ సీనియర్ నాయకుడు సురేందర్. బాబు. సీనియర్ నాయకుడు కేసారం చంద్రయ్య.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకే ఓటు వేసి ముదిరాజ్ బిడ్డాను గెలిపించుకుందాం

– బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి

**పరిగి, మే 06 : (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం పరిగి పట్టణంలోని తొమ్మిదవ వార్డులో కాసాని జ్ఞానేశ్వర్ మద్దతుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి ముదిరాజ్ బిడ్డాను గెలిపించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాండు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానికులు తదితరుల పాల్గోన్నారు.



## ఈనెల 9న సామాజిక తనిఖీ నివేదికలపై సమావేశం

– ఎంపీడీఓ నరేందర్ రెడ్డి
– ఉపాధి హామీ పథకము 15వ విడత సామాజిక తనిఖీ

**యాచారం, మే 06 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పథకము 15వ విడత సామాజిక తనిఖీ నివేదికలపై ఈ నెల 9న సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 15వ విడతలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద యాచారం మండలంలో గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి చివరి వరకు నిర్వహించిన ఉపాధి హామీ పనులపై గత నెల 29 నుంచి ఈనెల 8 వరకు గ్రామాలలో సామాజిక బృందం తనిఖీలు నిర్వహించి గ్రామసభలు నిర్వహిస్తున్నారని ఎంపీడీఓ పేర్కొన్నారు. ఈ క్రమంలో నిర్వహించిన సామాజిక తనిఖీ, గ్రామ–సభల నివేదికపై మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 9న ఉదయం 10 గంటలకు సమావేశం జరగనుందని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సమావేశంలో పాల్గొనాలని ఎంపీడీవో సూచించారు.



## బిజెపి నాయకులు భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారు

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ మే 6 ప్రజా జ్యోతి** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్,మంతట్టి గ్రామాలలో కంసాన్పల్లి, పర్వత్ పల్లి, మర్పల్లి, నీలపల్లి, జలాల్పూర్,ఇస్మాయిల్ పూర్,నవంద్గి, ఇందర్ చెడ్, గంగ్వార్, క్యాద్గిర, జీవన్గి, ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడితే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తారని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేయడం జరుగుతుంది, ముఖ్యమంత్రి అయిన వెంటనే 30 వేల ఉద్యోగులు, మహిళలకు బస్సు ఫ్రీ, ఉచిత కరెంటు 200 యూనిట్, 10 లక్షల ఆరోగ్యశ్రీ కార్డు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు, బి ఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు కుప్పలుగా చేసి తెలంగాణను ఆగం చేయడం జరిగింది, 10 సంవత్సరాలు పరిపాలించిన బిజెపి గవర్నమెంట్ తెలంగాణలో ఒక పరిశ్రమమైన తెచ్చారా, బడా వ్యాపారవేత్తలకి రుణాలు మాఫీ చేయడం జరిగింది, టిఆర్ఎస్ పార్టీ నాయకులను మీరందరూ ఓడించి ఇంట్లో కూర్చోబెట్టిన, అధికారం లేకపోయినా కేవలం బిజెపిపార్టీ తో కుమ్మక్కై మళ్ళీ గ్రామంలో ఓట్లు అడగడానికి వస్తున్నా అధికారమె లేనప్పుడు ప్రజలకు ఏ విధంగా మంచి చేస్తుందని మీరందరూ ఆలోచించాలి అన్నారు. కాబట్టిగడ్డం రంజిత్ రెడ్డిని హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర కన్వీనర్ సునీత సంపత్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, వెంకటేష్ మహారాజ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, రోహిత్ మహారాజ్, మండలి ఇన్చార్జి సత్యనారాయణ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శంకరప్ప, శ్రీను, సుధాకర్ రెడ్డి, శరణప్ప,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలల్ నర్సింలు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ రావు,చందర్, పవన్ ఠాకూర్,ప్రతాపరెడ్డి, శంకర్ రెడ్డి,సాయిల్ గౌడ్,మాధవరెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, మాణిక్ రెడ్డ, కేశవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రాములు, కురుపతి, భాయ్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర ఇచ్చింది బిజెపి

- అబద్ధపు పథకాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ
- పేద కుటుంబాలలో బ్యాంక్ అకౌంట్ ఇచ్చింది భారతీయ జనతా పార్టీ
- ఇంకా మన రాష్ట్రానికి కేంద్రం సంక్షేమ పథకాలు అందడం లేదు
- ఉపాధి హామీ కూలీలకు 300 రూపాయలు చేసింది బిజెపి
- నవాబు పేట్ మండల కేంద్రంలో ర్యాలీలో పాల్గొన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**నవాబు పేట్ మే 6 (ప్రజా జ్యోతి)** సోమవారం రాత్రి నవాబుపేట్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రోడ్ షో లో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర సబ్సిడీ ఇచ్చింది భారతీయ జనతా పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500 కు గ్యాస్ ఇస్తామన్నారు 2లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామన్నారు కానీ ఇప్పటివరకు ఏదీ కూడా జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఇక్కడి వ్యక్తి కాదని కోడిగుడ్లు, దాన, భూమి స్కామ్ లు చేసినటువంటి వ్యక్తిని అబద్ధాల పథకాలతో ముందుకు వస్తున్నారు కాబట్టి నమ్మొద్దన్నారు. అబద్ధాలు అసాధ్యమైన పథకాలు చెప్పి పదవిలోకి వచ్చారు కానీ వాటిని చేయడంలో విఫలమయ్యారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద వారికి బ్యాంకులో అకౌంట్ లేకపోతే బిజెపి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అకౌంటు ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు వస్తున్న ఉపాధి హామీ పనుల చెల్లింపు ఆ కథలోనే పడటం జరుగుతుందన్నారు. గతంలో ఉపాధి హామీ కూలీలకు 70 రూపాయలు ఇస్తే ఇప్పుడు 300 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ ప్రాంతాలలో పేదవారి గౌరవాన్ని పెంచిన వ్యక్తిని గ్రామీణ ప్రాంతాలలో బహిర్భూమి విషయంలో అందరూ బయటికి పోతుంటే నరేంద్ర మోడీ మాత్రం ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని ఏర్పాటుచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడటం జరిగిందన్నారు. కరోనా టైంలో నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరికి కరోనా టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్రం నుంచి వచ్చే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకి మన రాష్ట్రానికి అందరికీ అందుబాటులో ఉండే విధముగా తీసుకువస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మండల ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు బి గాలయ్య, జిల్లా కార్యదర్శి సారాజ జగన్, వికారాబాద్ జిల్లా ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర ఐటీ సెల్ కాంత్ రెడ్డి, మాజీసర్పంచులు రత్నం, రామచంద్రయ్య, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాలరాసిన మోడీ సర్కారులను ఓడించండి

– ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్




**శేరిలింగంపల్లి,మే06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ఏఐటీయూసీ నిర్మాణ సమావేశం ఉదయం 11 గంటలకు సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యాలయంలో కే వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రామకృష్ణ శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి పాల్గొని. మాట్లాడుతూ40 కార్మిక చట్టాలను నాలుగు కోడుల కిందికి మార్చిన మోడీ సర్కార్ను. ఇప్పుడు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో. ఇంటికి పంపవలసిన అవసరం ఆసన్నమైది ప్రభుత్వ సంస్థలైన. ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్. రైల్వే.. విమానం స్టీల్ ఫ్యాక్టరీలు ప్రభుత్వఫ్యాక్టరీలు...వ్యవసాయ చట్టాలను కాల రాసిన మోడీ నైతిక బాధ్యత వహించి ఎలక్షన్ నుంచి తప్పుకోవాలి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏఐటియుసి. నూతన అధ్యక్షునిగా కే చందు యాదవ్, తుపాకుల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాములన్న మాట్లాడుతూ... గతంలో శేర్లింగంపల్లి నియోజక వర్గ పరిధిలో ఎన్నో ఆటో స్టాండ్లు నెలకొల్పిన. ఘనత ఏఐటియుసి ఉ ందని. కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తానని ఏఐటీయూసీని పూర్వవైభవం తెస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లినియోజకవర్గం ఏఐటీయూసీ నాయకులు. టి కృష్ణ టి మహేష్ ఎస్ కొండలయ్య డి నిరంజన్ పర్వతాలు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రజలంతా కొండా వెంటే: కొండా సంగీతారెడ్డి



**శేరిలింగంపల్లి,మే06 (ప్రజాజ్యోతి)::** చేవెళ్ల పార్లమెంటు ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే ఉన్నారన్నా ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. సోమవారం ఆమె మహేశ్వరం నియోజకవర్గం లోని అమీర్ పేట్, మాణిక్యమ్మ గూడా, కేకే బస్తి, సుబాన్ పూర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ దేశంలో మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించ బోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు చేవెళ్ల ప్రజలకు ఎంతో ఉ పయోగపడ్డాయని వారంతా మరోసారి మోదీని ప్రధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వం పట్ల, ప్రజాసేవపై ఆయనకున్న శ్రద్ధ ఆసక్తులు ప్రజలందరినీ విశేషంగా ఆదరించాయని అన్నారు. మే 13న జరగనున్న పోలింగ్లో ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని సంగీతారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్లను కించపరుస్తూ మాట్లాడితే సహించం

– చేవెళ్ల మండల బజరంగ్దళ్ ప్రముఖ్ పట్లోళ్ల ధనుష్ రెడ్డి

**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** రాజకీయ నాయకులు రాజకీయ స్వలాభం కోసం హిందూ దేవుళ్లను కించపరుస్తూ మాట్లాడితే సహించమని మండల బజరంగ్దళ్ ప్రముఖ్ ధనుష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో కొన్ని పార్టీల నాయకులు హిందువుల పైన హిందూ దేవతలు దేవుళ్ళను కించ పరుస్తూ మాట్లాడొద్దని హితవు పలికారు. మీ రాజకీయ పార్టీల కోసం మతాన్ని గాని దేవుళ్లను గాని కించపరచడం సరికాదని అన్నారు. హిందూ దేవుళ్లను కించపరిచిన వారిపట్ల హిందూ సమాజం వారికి తప్పనిసరిగా గుణపాఠం చెబుతుందన్నారు. హిందూ దేవుళ్ళ గురించి మాట్లాడిన వారు వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలన్నారు.



## చందానగర్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీలో పాల్గొన్న
### చేవెళ్ల కంటెస్టెడ్ ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి సీత వి జగదీశ్వర్ గౌడ్, జెర్రిపాటి జైపాల్, సత్యంరావు



**శేరిలింగంపల్లి, మే06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల కంటెస్టెడ్ ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి సీత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంటెస్టెడ్ ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు పథకాలపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా మహిళా కార్యకర్తలు అధికంగా పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు అందెల కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యారంటీలు సమర్ధవంతంగా నిర్వహిస్తామని అర్హులైన ప్రజలకు అందేటట్లు చూస్తామని ఆయన అన్నారు. అభ్యర్థి రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన అన్నారు. ర్యాలీ కార్యక్రమం సందర్భంగా కంటెస్టెడ్ ఎంపీ రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం తథ్యమని అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జెర్రీ పా టి రాజు, అలీ భాయ్, రాజన్,అనిల్, శివ,రాజు, కిరణ్, పి.సత్యనారాయణ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- కేశంపేట్ జెడ్పీటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి
- బాలాజీ రామ్ లాల్ దాబా ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేశంపేట "జేజమ్మ"
- యజమానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన కేశంపేట జడ్పీటిసి

**కొత్తూరు మే 06 (ప్రజా జ్యోతి)** యువత స్వయం ఉపాధితో ఎదగాలి అని ఒకరిపై ఆధారపడకుండా స్వశక్తితో ముందుకు సాగాలని, బాలాజీ రామ్ లాల్ దాబా ప్రారంభోత్సవానికి వచ్చిన కేశంపేట జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తూరు పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా ప్రారంభోత్సవం అవుతున్న బాలాజీ రామ్ లాల్ దాబా యజమాని ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## చక్రస్నానంతో ముగిసిన శ్రీశ్రీశ్రీచీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి షోడశ 16వవార్షిక బ్రహ్మోత్సవాలు





**కీసర.మే.06(ప్రజా జ్యోతి)** చిర్యాల లక్ష్మి నృసింహ స్వామి వారి16 వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. మహా పూర్ణాహుతి అనంతరం స్వామి వారి శతగటభిషేకానికి మహా కుంభాన్ని ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారప లక్ష్మీనారాయణ చేతుల మీదుగా వెద పండితులకు అందజేశారు . పంచామృతాలు వివిధ రకాల జలాలు తో స్వామివారికి శతఘటభిషేకం ఘనంగా జరిపారు. అనంతరం సుదర్శన పెరమాల్ కి చక్రస్నానంతో ఈ యొక్క బ్రహ్మోత్సవాలు ముగిశాయి. స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు , నక్క ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ నాలుగు రోజులు శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం, సోలిస్ హాస్పిటల్ వారిచే ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ యొక్క బ్రహ్మోత్సవాలకు సహకరించిన పారిశుధ్య కార్మికులకు, సోలీస్ హాస్పిటల్ వారికి ,కేర్ హాస్పిటల్ వారికి, పోలీస్ సిబ్బందికి ,ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మి నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమ పాలనను అందించిన బీఆర్ఎస్‌ను గెలిపించండి

- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి మే06/ తలకొండపల్లి)** ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడవలసిన అవసరం ఉందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజి ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామాల్లో నిర్వహించిన ఎంపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఏలాంటి నోటిఫికేషన్లను వెయ్యకుండానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. 6 గ్యారంటీలు, 420 హామీలతో మోసపూరిత ప్రకటనలు చేసి, ప్రజలను మోసం చేసి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ మోఖం పెట్టుకుని తెలంగాణ ప్రజలను ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు. రైతులకు రుణమాఫీ లేదు, రైతు బీమా లేదు, రైతుబంధు లేదు, వడ్లకు బోనస్ లేదు, ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి తులం బంగారం లేదు, కళాశాల యువతులకు స్కూటీలు లేవు, మెగా డీఎస్సీ లేదు, కొత్త ప్రాజెక్టులు లేవు, గృహ జ్యోతి పథకం లేదు, ఉచిత సిలిండర్ లేవు, 4000 పెన్షన్లు లేవు, మహిళలకు 2500 ఆర్థిక సహాయం లేదు, వడ్డీ లేని రుణాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు ఇలా చెప్పుకుంటూ పోతే ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా, ప్రజలను ఓట్లు అడగడం దిగజారుడుతనానికి నిదర్శనమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించారు. పదేళ్లపాటు కేంద్రంలో ఉన్న బిజెపి వెనుకబడిన నాగర్‌కర్నూల్ జిల్లాకు ఏ ఒక్క ప్రాజెక్టు కానీ, కేంద్ర విద్యాలయం కానీ, మెడికల్ కళాశాలను కానీ ఏర్పాటు చేయలేదని, పైగా ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న తీరును గుర్తించి వారికి ఓటు రూపేనా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ పాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగితే, నేడు ఉద్దెర ముచ్చట్లతో, అర్థరహితమైన ఆరోపణలతో ఆయా పార్టీలు ప్రచారం చేసుకుంటున్నాయే తప్ప, ప్రజలకు ఏం చేస్తారు చెప్పలేని స్థితిలో ఉన్నారనే విషయాన్ని గ్రహించాలని కోరారు. కెసిఆర్ పాలనలో ఒక్క మడి కూడా ఎండిందా? ఏ ఒక్క రైతు కన్నా అన్యాయం జరిగిందా ? రైతుల ఆత్మహత్యలు ఉన్నాయా? ధాన్యం కొనుగోలు ఎప్పుడైనా నిలిచిపోయిందా? సంక్షేమ పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించారా? అనే విషయాలను ప్రజలు తెలుసుకొని, గత ప్రభుత్వానికి, నేటి మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడాను గమనించి బీ.ఆర్.ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా, తెలంగాణ రైతుల బాగే ప్రధాన ధ్యేయంతో పాలించిన బీఆర్ఎస్ పార్టీని మరో మారు గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, నాయకులు నరేందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు. శ్రీకాంత్ యాదవ్, యాదయ్య, శ్రీరామ్, రాజు గుప్తా,గోద ఆంజనేయులు, అభిలాష్ గౌడ్, జగన్, శ్రీశైలం, సంజీవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### కడారి రాములమ్మ మృతురాలి కుటుంబానికి
# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం



**(ప్రజా జ్యోతి మే06/ తలకొండపల్లి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వీరన్నపల్లి గ్రామానికి చెందిన కడారి రాములమ్మ వయసు పైపడంతో రాత్రి అకస్మాతికంగా మరణించడం జరిగింది. గ్రామ నాయకుల ద్వారా తెలుసుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3000 రూపాయలు తలకొండపల్లి జెడ్పీటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలికి ఆత్మశాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెక్కిరి జైపాల్ రెడ్డి నూనె రాఘవేందర్ నూనె ఘర్షణ విన్నాలా ఈదమయ్యా పేర్మల యాదయ్య దుబ్బ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ-బుకింగ్స్ ప్రారంభించిన మారుతి ఎపిక్ న్యూ షిఫ్ట్




**హైదరాబాద్, మే 06 (ప్రజా జ్యోతి) :** దేశంలో ప్రముఖ కారు తయారీదారు మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ 4వ తరానికి చెందిన ఎపిక్ న్యూ షిఫ్ట్ కోసం ప్రీ-బుక్కింగ్స్ ప్రారంభించినట్లు మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ సీనియర్ మార్కెటింగ్ అండ్ సేల్స్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సరికొత్త తరంలో, ఎపిక్ న్యూ షిఫ్ట్ సిగ్నేచర్ స్పోర్టీ డిజైన్ ను రూపొందించిందని అన్నారు. స్విఫ్ట్ భారతదేశంలో నెం.1 ప్రీమియం హ్యాచ్ బ్యాక్ గా నిలిచిందన్నారు. ఇప్పటి వరకు 29 లక్షల మంది స్విఫ్ట్ ను స్వంతం చేసుకున్నారు. అత్యంత తక్కువ ఉద్గారాలతో పర్యావరణానికి అనుకూలమైన ఆధునిక అంచనాలను సమతౌల్యం చేస్తూనే స్పోర్టీ డీఎన్ఏకి వాస్తవంగా నిలిచిందన్నారు.

# అమలు కాని హామీలతో ప్రజలను ఎన్ని రోజులు మభ్యపెడతారు

- పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు
- ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్



**కూకట్‌పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయిందని ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు స్థానిక శాసనసభ్యులు గాంధీ ఆదేశాలతో ఆల్విన్ కాలనీ ఫేస్2, ఆదిత్య నగర్, రాఘవేంద్ర కాలనీ, సాయి నగర్ వెస్ట్, కాలనీలో ప్రచారంలో సంబంధిత కాలనీ అధ్యక్షులు కృష్ణ రావు, కట్ట శ్రీను, రాజేష్, చంద్ర, కాశీనాథ్ యాదవ్, చిన్నాల శ్రీను తదితరులతో కలిసి డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ వారితో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రభుత్వం ఏర్పరిచినప్పటికీ స్థానికంగా ప్రజల మనసును దోచుకోలేకపోయింది. దీనికి కారణం తీవ్ర త్రాగునీటి సమస్య, కరెంటు సమస్య, పారిశుద్ధ్య కార్మికుల లోపం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లో తులం బంగారం, ప్రతి మహిళకు 2500 భృతి, ప్యాసింజర్ ఆటో ఉన్నవారికి 12000 చేయూత, నిరుద్యోగుల 4000 భృతి , రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ ఇలాంటి కీలకమైన హామీలను మూడు నెలల్లో ఇస్తానని మాట ఇచ్చి అవి నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రజల గట్టి గుణపాఠం చెప్తారుఅని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్లో కొంతమంది నాయకులు మభ్యపెట్టి, ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ లో చేసుకోవడం జరుగుతుంది, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ విధేయులుగా ఉంటూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వబోతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు కార్యకర్తలు, మహిళలు, యువకులు ప్రచారంలో భాగంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణ
- హస్తం గూటికి చేరిన అల్విన్ కాలనీ సాయి నగర్ ఈస్ట్ వేస్ట్, శివమ్మా బస్తి నాయకులు
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలో అభివృద్ధి చెందాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ శివమ్మా బస్తి, సాయి నగర్ వెస్ట్, ఈస్ట్ కాలనీలకు చెందిన పలువురు నాయకులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో వందల మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం జగదీశ్వర్ గౌడ్ వారికి కండువా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. తెలంగాణ రాష్ట్రం మన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నాయకులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

- శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని శేరిలింగంపల్లి ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి సమక్షంలో పలువురు వెల్ఫేర్ సభ్యులు, బస్తీకి చెందిన వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అభివృద్ధిని ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి బరిలో ఉన్న గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి మరోమారు పార్లమెంటుకు పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బస్తి ప్రధాన కార్యదర్శి ఆర్.భగవంత రెడ్డి, నాయకులు మల్లేష్ మేస్త్రి, రాజిరెడ్డి టైల్స్, దాకూరు తిరుపతిరెడ్డి, నరసింహ, ఎల్లయ్య, కిరణ్ , రాజు , రంగా రాజు, వెంకటేష్, ఆంజనేయులు, రమేష్, ఉప్పలయ్యలను జగదీశ్వర్ గౌడ్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బస్తి కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ నాయకులు కె.వి .రాజు, తాటి కిరణ్, మొగుళ్ల కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హౌసింగ్ బోర్డ్ నిర్మాణం

- కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ వెంచర్ 2లో సమస్యలు పరిష్కరిస్తాం
- పెద్ద ఎత్తున మహిళా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలువురు మహిళ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అల్పాదయ వర్గాలు ఫేస్ 2 లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనిషా రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు ఫోర్త్ ఫేస్ లోని వెంచర్ 2 లో నెలకొన్న సమస్యలను ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించి కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణలో స్థిర పడిన 26 కులాలను అన్యాయంగా ఓసి జాబితాలో చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి ఆకర్షితులై శెట్టి బలిజ ఉద్యమ నాయకురాలు ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సతీష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల చెందిన పలువురు మహిళా నాయకురాళ్ళు పుష్ప వేణి, కృష్ణ కుమారి, దేవి, పద్మ, లక్ష్మి వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 26 కులాలకు చెందిన వారిని అన్యాయంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఓసి కులాల్లో చేర్పించడం మూలంగా తమకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో చేరిన 26 కులాల పోరాట నాయకురాలు ధనలక్ష్మి తెలిపారు. తాము కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సంధ్యారాణి, టి ప్రవీణ్ కుమార్, డివిజన్ అధ్యక్షురాలు రజిత, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, మేకలు మైకల్, రాజేష్ గౌడ్, అప్పారావు, సూరిబాబు , అనిల్ రెడ్డి, శేషగిరిరావు, నితీష్ గౌడ్, సుందరి, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి

# ఉద్యోగ, ఉపాధి రంగాలలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడు

- ఎంపీగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి నే సరైనోడు
- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్‌పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దత్తాత్రేయ కాలనీలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక యువతతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆల్విన్ డివిజన్ లోఉన్న యువత నిర్వీర్యమైపోతున్న ఏ ఒక్క రోజు కూడా చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి యువత కోసం ఏం చేయలేదని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ కి ఎంపీ యొక్క అభివృద్ధి నిధులు ఎన్ని ఇచ్చారో చెప్పాలని స్థానిక కాంగ్రెస్ నాయకులను అడుగుతున్నామన్నారు. ఎల్లమ్మ బండ ప్రాంతంలో ఉద్యోగాలు లేక ఉపాధి లేక యువత రోడ్లమీద తిరుగుతున్న కూడా వారి కోసం ఆలోచన చేయలేదు అన్నారు. కనీసం ఎంపీ నిధులతో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు కూడా చేయలేదు అని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ కి ఎలాంటి అభివృద్ధి చేయలేని అసమర్ధ రంజిత్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అలాగే చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి రంగాలలో యువతను ప్రోత్సహిస్తున్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతునిచ్చి గెలిపించాలని యువతను కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, శ్రీను, భరత్, రాము,లింగం, అశోక్, రాకేష్, సాయి, ఝాన్సీ, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## "జెసిబి డ్రైవర్‌కి న్యాయం చేసిన

# బిఆర్ఎస్ కేవి రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్

**కూకట్‌పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారంలో ఇండస్ట్రీ ఏరియాలో జెసిబి ఓనర్ రవి దగ్గర, సతీష్ అనే



కార్మికుడు డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ ఉండేవాడు. సతీష్ ని ఓనర్ రవి జెసిబి డ్రైవర్ గ తీసివేయడం జరిగింది. సతీష్ కు గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ రెండు నెలల వేత్తనం 60/-వేల రూపాయలు రావాల్సి ఉండగా ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని బెదిరించి పంపించేవాడు. అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ సతీష్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన జెసిబి ఓనర్ రవి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ రెండు నెలల వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ సతీష్ కి మొత్తం 60/-వేల రూపాయలు ఇప్పించాడు. డ్రైవర్ సతీష్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

### మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ

## అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం

– తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



**కూకట్‌పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిపి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. సోమవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి తో పాటు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు గొల్ల జాన్ పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ విధివిధానాలను తెలుపుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ మల్కాజిగిరి అభ్యర్థిగా మన ముందుకు వచ్చిన పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించినట్లయితే మన కత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభిమానించి, అహంకారపురితమైన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీకి ఏ విధంగా అయితే పట్టం కట్టారో, అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి కేంద్రం లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. ఇక్కడ రాష్ట్రంలో కాని అక్కడ కేంద్రంలో కాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ హామీలను తప్పకుండా ప్రజలకు అందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పట్నం సునీత మహేందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూన శ్రీనివాస్ గౌడ్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, డివిజన్ నాయకులు, ఎన్ఎస్ యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో బిజెపిలో పలువురి చేరిక

– కండువా వేసి ఆహ్వానించిన ఎంబి పాటిల్



**అందోల్, మే06 (ప్రజాజ్యోతి):** అందోల్ – జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను వీడి ఎంబి పాటిల్ సమక్షంలో పలువురు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. పట్టణ అద్యక్షులు గోపనపల్లి శివశంకర్ ఆద్వర్యంలో సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 207, 208, 209 బూతులకు చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు మోడీ నాయకత్వానికి ఆకర్షితులై బిబి పాటిల్ ను గెలిపించాలనే సంకల్పంతో బిజేపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంబి పాటిల్ మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు నుండి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించడం కోసం ఈ వారం రోజులు అలుపెరగకుండా ప్రచారం చేయాలని సూచించారు. పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. చేరికల కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు గడ్డమీది రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండ విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మెజార్టీ అందిస్తాం

– బిజెపి యువ నాయకుడు మల్గారి వైభవ్ రెడ్డి



**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీ అందిస్తామని బిజెపి యువ నాయకుడు మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. సోమవారం వైభవ్ రెడ్డి ప్రచారంలో భాగంగా ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ.. చేవెళ్లలో ఎంపీ అభ్యర్థిగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. దేశంలో మోడీ హవా కొనసాగుతుందన్నారు. మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిజెపి పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మోడీ దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. దేశానికి మరోసారి మోడీ ప్రధానిగా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ప్రజలు కూడా కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకుంటామని అంటున్నారని అన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల లో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను కొనసాగిస్తున్నారని అన్నారు. మోడీ పాలన దేశానికి రక్షా అని మనం మోడీకి రక్షణగా మద్దతుగా ఉండాలన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఖబర్దార్ అద్దంకి దయాకర్

– హిందూ దేవుళ్లను దేవతలను కించపరిచి మాట్లాడితే సహించేది లేదు




**మొయినాబాద్ మే 06(ప్రజా జ్యోతి)** బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు అద్దంకి దయాకర్. మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీరరామచంద్రుదిని మరియు సీతమ్మ తల్లిని రాముడు. మీ చిన్నాయన సీతమ్మ. మీ చిన్నమ్మ . నా అని మాట్లాడటం జరిగింది .దాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తూహిందు దేవతల మీద, హిందువుల మీద అనుచిత వాక్యాలు అదేవిధంగా హిందూ మతం మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన అద్దంకి దయాకర్ ఖబర్దార్ భారతీయ జనతా పార్టీ మీద ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవు. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మచ్చలేని నాయకుడు గడచిన పది సంవత్సరాలలో భారతదేశాన్ని ప్రపంచంలోకెల్లా అత్యంత దేశంగా ముందుకు తీసుకొని పోతూ ఉంటే కాంగ్రెస్ నాయకులకు ఇక్కడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అండ్ టీం అతి దారుణంగా భారతీయ జనతా పార్టీ మళ్లీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అబద్దపు మాటలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేస్తున్నారు ప్రజలు పిచ్చోళ్లేం కాదు అన్ని గమనిస్తూ ఉన్నారు గడచిన పదేళ్లలో భారతీయ జనతా పార్టీకి 400 పార్లమెంట్ సీట్లు ఉన్నా రిజర్వేషన్ల జోలికి పోలేదు సాక్షాత్తు అమిత్ షా గారు నిన్న జరిగిన బహిరంగ సభలో మతపురమైన రిజర్వేషన్లకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం మతపరమైన రిజర్వేషన్లు తీసేసి ఆ యొక్క రిజర్వేషన్లను ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లకు వాటిని మారుస్తామని చెప్పడం జరిగింది అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కూడా సాక్షాత్తు అంబేద్కర్ గారు ఇప్పుడు ఉన్న ఆ రిజర్వేషన్లను మార్చే పరిస్థితి లేదు అని చెప్పడం జరిగింది ఇవన్నీ ఏమి పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతీ–య జనతా పార్టీ మీద అబద్ధపు మాటలు అసత్యపు ఆరోపణలు చేస్తూ రాబోయే ఎన్నికల్లో పబ్బం గదుపుకోవాలని చూస్తూ ఉన్నారు, అద్దంకి దయాకర్ నీ స్థాయి ఏందో తెలుసుకొని మాట్లాడు పేడ్ ఆర్టిస్టు లెక్క నువ్వు కూడా ఒక పేడ్ నాయకుల్లాగా మాట్లాడుతున్నావ్ గతంలో నువ్వు రేవంత్ రెడ్డి దగ్గర డబ్బులు తీసుకొని కోమటి రెడ్డి బ్రదర్స్ పై అనుచిత వ్యాఖ్యలు చేశావు అదేవిధంగా ఇప్పుడు రేవంత్ రెడ్డి .దగ్గర డబ్బులు తీసుకొని ఇప్పుడు భారతీయ జనతా పార్టీ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నావు హిందూ ప్రజలు గాని హిందూ దేవుళ్ళు గాని నిన్ను విడిచి పెట్టే ప్రసక్తి లేదు నువ్వు కాలగర్భంలో కలిసిపోతవు జాగ్రత్త బిడ్డ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే నువ్వు ఎక్కడ పోతావు కూడా తెలవది అని విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బంటు జ్ఞానేశ్వర్, జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి ఉపాధ్యక్షుడు ఎర్ర బిక్షపతి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు అశోక్ యాదవ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ మల్లేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, యువమోర్చా మండల అధ్యక్షులు శ్రీకాంత్, మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి చిట్టి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మహేందర్, నరసింహ చారి, శేఖర్ గౌడ్, గోపాల్, భాను, నరేష్ ,వినయ్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, జిల్లా తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకులు లంక సుబ్రమణ్యం

**ఎల్ బి నగర్ ప్రజాజ్యోతి మే 06:** ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్లారెడ్డి రామ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బి జె పి నాయకులు లంక సుబ్రమణ్యం. బి జె పి మతరాజకీయం నచ్చక బి జె పి ని వదులుతున్నాను అని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని లంక సుబ్రమణ్యం అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తునందున కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నాను అని లంక సుబ్రమణ్యం పేర్కొన్నారు.



# పాలమూరులో ఎగిరేది గులాబీ జెండానే

– బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి విజయం తథ్యం
– బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్
– కాంగ్రెస్, బిజెపి నాటకాలను తెలంగాణ ప్రజలు పసిగట్టారు
– పాలేందో..నీళ్ళేందో ప్రజలకు స్పష్టంగా అర్థమైంది
– మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్
– మున్సిపాలిటీ ప్రచారంలో బిఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుండి అపూర్వ స్పందన






**కొత్తూరు మే 06 (ప్రజా జ్యోతి)** పాలమూరు గడ్డపై ఎగిరేది గులాబి జెండానే అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. కొత్తూరు మున్సిపాలిటీలో నాలుగో వార్డ్ లో కౌన్సిలర్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ బాతూక లావణ్య దేవేందర్ యాదవ్, పార్టీ శ్రేణులతో కలిసి గడప గడప కు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రచారంలో బిఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని పాలమూరులో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం తథ్యం అని అన్నారు. ప్రచారానికి వెళ్లిన తమ నాయకులను కలుస్తున్న సబ్బండ వర్గాలు కాంగ్రెస్, బిజేపీ వైఫల్యాలను ఎండగడుతున్న వైనమే దీనికి నిదర్శనం అన్నారు.కెసిఆర్ ని వదులుకొని తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందన్నారు.కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మోసపోయని, కల్యాణ లక్ష్మీ పథకం ద్వారా లక్ష రూపాయల కు తోడు తులం బంగారం, రైతు రుణ మాఫీ,వంటి మోసపూరిత వాగ్దానాలకు మోసపోయామని ప్రజలు వాపోతున్నారనీ అవేదన వ్యక్తం చేశారు.కొత్త పథకాలు ఇవ్వక పోగా కేసీఆర్ ఇచ్చినవి కొనసాగించలేని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు.ప్రజలకు ఉపయోగపడే పనులు పక్కన పెట్టి ప్రజలకు సంబంధం లేని అంశాలతో కాంగ్రెస్,బిజెపి నాటకాలు ఆడుతున్నాయని,కాంగ్రెస్, బిజెపి నాటకాలను తెలంగాణ ప్రజలు పసిగట్టారని అన్నారు.పాలేందో ..నీళ్ళేందో ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు.మరోసారి కాంగ్రెస్ నమ్మితే మరిన్ని కష్టాలు కొని తెచ్చుకున్నట్లే అనే భావనలో ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,ఎంపిటిసి జంగ గళ్ళ కృష్ణయ్య, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,అనిత శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగ గళ్ళ శివకుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకలి విష్ణుమూర్తి,రవి నాయక్,వీరమోని శ్రీను ముదిరాజ్,బండి కృష్ణ,శ్రీను చారి,మాసుల సురేందర్, సత్యం,మేకల రాఘవేందర్ యాదవ్,రూప్ సింగ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారు

– చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య – కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించుకుంటాం
– డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి



**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చెవెళ్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా చేవెళ్ల మండలం న్యాలట, దుద్దాగు తలారం, గుండాల గ్రామాలలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకే ఓటేసి బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు గెలవడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాలం తెచ్చిన కరువు కాదని ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ ప్రజలు విసిగిపోయారు అన్నారు. 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి ఖాయమన్నారు. గ్రామాలలో టీఆర్ఎస్ ప్రచార నిర్వహిస్తుంటే ప్రజలు ప్రభుత్వం వచ్చి ఇన్ని రోజులైనా ఎటువంటి లబ్ధి పొందలేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడే పాలన అద్భుతంగా ఉందని ప్రజలు మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారు అన్నారు. బలహీన వర్గాల నుంచి వచ్చిన కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ బిజెపి రెండు ఒకటేనని వాటి వల్ల రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదన్నారు. కాసాని గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, మాజీ సర్పంచ్లు సురేందర్, అంజన్ గౌడ్, వెంకటయ్య, మల్ రెడ్డి, రాజు, కసిరే వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మద్దెల చింటూ, శివకుమార్ చారి, దండు సత్యం, శేరి రాజు, గిరిధర్ రెడ్డి, శేఖర్, ఉరడి నరసింహులు, యూత్ బిఆర్ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, ఏఎంసి మాజీ డైరెక్టర్ వెంకటేష్, మహేష్, నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సునుగంటి మహేందర్, తెలుగు శ్రీనివాస్, చాకలి రవీందర్, ప్రవీణ్, వెంకటేష్, శివ, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, రాజు, అబ్దుల్ గని, ముఖరం రాజు, వెంకటేష్, మల్లేష్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

– దమ్మాయిగూడ 8వ వార్డులో విస్తృత ప్రచారం
– కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సామల శ్రీనివాస్ రెడ్డి





**కీసర, మే 6 ( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సామల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వార్డు ఇంచార్జీ, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మెరుగు సునీత, కాంగ్రెస్ నాయకులు దుర్గం నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని వేదాద్రి నగర్, అయోధ్య నగర్, ఎల్ ఎన్ ఆర్ కాలనీ, ఇంద్రమ్మ కాలనీలలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇందులో భాగంగా అర్హులైన పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుతోపాటు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మిగిలిన వాగ్దానాలను పార్లమెంట్ ఎన్నికల తర్వాత అమలు చేస్తామని అన్నారు. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డి చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వార్డు ఇంచార్జీ, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మెరుగు సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి పోటీ చేసే అవకాశం మహిళకు ఇవ్వడం అభినందనీయమన్నారు. మహిళలందరూ ముక్తకంఠంతో సునీత మహేందర్ రెడ్డి చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.రమ్య, ఎం. దివ్య, మహేష్, రాములు, ఆర్. స్వాతి,సంతోషి, కె.గీత,ఎం. పావని, శ్రీదేవి, కావ్య, ఆర్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార జోరు పెంచిన బిఆర్ఎస్

– అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ముమ్మర ప్రచారం



**అందోల్, మే06 (ప్రజాజ్యోతి):** అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ పట్టణంలో ప్రచార జోరు పెంచారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో పట్టణ బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ.. బిఆర్ఎస్ పాలనలో సాధించిన ప్రగతిని వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చిన తెలంగాణ నేడు ఆగమయ్యిందని, నాలుగు నెలలుగా కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. కుంటుపడిన అభివృద్ధిని ప్రశ్నించడానికి బంగారు తెలంగాణను ఆకాంక్షించే బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపిలను గెలిపించి ఢిల్లీకి పంపాలని అన్నారు. కొట్లాడి తెచ్చిన తెలంగాణలో కెసిఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ కు ఓటు వేసి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసీ చైర్మన్ డిబి నాగభూషణం, మాజీ ఎంపిపి ఎచ్ రామాగౌడ్, మాజీ అధ్యక్షులు చాపల వెంకటేశం, మాజీ ఎంపిటిసి వీరభద్రరావు, విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు సార శ్రీదర్, ఎఎంసి మాజీ డైరెక్టర్ నాయికోటి అశోక్, సంతు, శంకర్ పంతులు, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ మహేష్ యాదవ్, గోరేబాయ్, ఖాజాపాషా, మల్లేష్, కుమ్మరి మహేష్ తదితరులు సోమవారం నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## – చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**షాబాద్, ప్రజాజ్యోతి( 06.05.2024):** చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం షాబాద్ మండలంలోని చందనవెల్లి గ్రామంలో కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా కారు గుర్తుకు ఓటేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ప్రజలు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.

**చందనవెల్లిలో ఇంటింటి ప్రచారం**

పాల్గొన్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ సతీమణి చంద్రకళ, షాబాద్ జడ్పిటిసి పట్నం అవినాశ్ రెడ్డి సతీమణి పట్నం సాన్వి రెడ్డి షాబాద్ మండలంలోని చందనవెల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా ఆయన సతీమణి కాసాని చంద్రకళ, కూతురు మాధవి, షాబాద్ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి సతీమణి పట్నం సాన్వి రెడ్డిలు సోమవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి మహిళలతో మాట్లాడి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణలో కేసీఆర్ పాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. ఓట్ల కోసం లేనిపోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి హామీలు అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపొందితే తెలంగాణ గొంతుకను పార్లమెంట్ లో వినిపిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్ రాంబాబు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు, మాజీ సర్పంచులు కొలను ప్రభాకర్ రెడ్డి , పోనమోని కేతన, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణ గౌడ్, రమేష్ యాదవ్, రాందేవ్ యాదవ్, వెంకటయ్య, మల్లేష్, విష్ణు, తదితరులు ఉన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

## – వి జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**శేరిలింగంపల్లి,మే06(ప్రజాజ్యోతి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి లో భాగమవ్వడానికి,తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చేవెళ్ల ప్రాంతపు సమస్యల పై పూర్తి అవగాహనా ఉన్న వ్యక్తిగా,వాటికి పరిష్కారం చూపగలిగే మీ నాయకుడిగా మీ ముందుకు వస్తున్న డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి ఓటు వేయండి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆదిత్య నగర్ బస్తీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి,ఈ నెల 13వ తేదీన ప్రతిఒక్కరు తమ బాధ్యతగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్రంలో పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని,రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి అనే మాట పక్కకు పెట్టిందని,శేరిలింగంపల్లిలో కేంద్ర ప్రభుత్వంచే ముడిపడి ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కరించలేదని అన్నారు ఈ పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని,మరొకసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని వారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరిచే విధంగా,దేశ భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని గెలిపించుకునే దిశగా మనవంతు ప్రయత్నంగా చేవెళ్ల పార్లమెంట్ ని గెలిపించి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి ప్రచారంలో పాల్గొనాలని మనవి చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,ఆదిత్య నగర్ కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మారే రత్నంకు రంజిత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదు

## – వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్

## – చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్



**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** పార్టీలు మారే రత్నంకు రంజిత్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీం భరత్ అన్నారు.సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం ప్రకారం భారత పౌరుడు ఎక్కడి నుంచి అయినా పోటీ చేసే అధికారం ఉందని ఈ విషయం రత్నంకు తెలియదా అని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ గుజరాత్ లో పుట్టి పెరిగి గుజరాత్ కు సీఎంగా పనిచేసి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపీగా పోటీ చేసిన విషయం తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. రత్నం నీ రాజకీయ జీవితంలో ఎన్ని పార్టీలు మారావో తెలుసుకోవాలన్నారు. గతంలో నాగర్ కర్నూల్ నుంచి నువ్వు ఎంపీగా పోటీ చేయలేదా నీకు అక్కడ ఎవరున్నారని పోటీ చేశావని నిలదీశారు. రంజిత్ రెడ్డి గుడ్ల వ్యాపారం చేస్తే నీవు ట్రాక్టర్ డ్రైవర్ గా చెయ్యలేదా అని గుర్తు చేశారు. తన ఫామ్ హౌస్ కు మొయినాబాద్ మండలంలో తన సొంత డబ్బులతో రోడ్డు వేసుకున్నారని తెలిపారు. చేవెళ్ల క్రీడ మైదానానికి తన సొంత ఖర్చులతో రిపేర్ చేయించి స్వర్గీయ ఇంద్రారెడ్డి పేరు మార్చలేదని అన్నారు. నీవు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఓటమి పాలై మళ్లీ తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చి రంజిత్ రెడ్డి తో కలిసి పని చేయలేదా అని ఇప్పుడు బిజెపి నాయకులు ఇచ్చిన ప్యాకేజీకి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. రత్నం వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పెంటారెడ్డి, ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, శేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపు కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం

## – గ్రామాలలో ప్రచారం ముమ్మరం చేసిన కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** రంజిత్ రెడ్డి గెలుపు కోసం చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం చేవెళ్ల మండలం కేసారం, గొల్ల గూడ, దుద్దాగు తలారం గ్రామాలలో రంజిత్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం,పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మహిళా కార్యదర్శి సరిత ప్రతాప్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, సిపిఐ రామస్వామి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య స్థానిక నాయకులతో కలిసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి చూపించారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కోసం గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పెంట రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, కృష్ణ గౌడ్, బండారి శ్రీనివాస్ రెడ్డి, కొజ్జంకి సత్తయ్య, శేఖర్ రెడ్డి, మల్లేష్, జనార్దన్, యాదగిరి, అలీ దేవేందర్, దుర్గాప్రసాద్, రవీందర్ రెడ్డి, సంజీవ, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, ప్రశాంత్,ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు జరిగే బీసీ జర్నలిస్టుల సమావేశం జయప్రదం చేయండి

## – సీనియర్ జర్నలిస్టు సిల్వేరి శ్రీశైలం



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** నేడు లకిడికపూల్ లో జరగనున్న బీసీ జర్నలిస్టుల సమావేశాన్ని జయప్రదం చేయాలని సీనియర్ జర్నలిస్టు సిల్వేరి శ్రీశైలం జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. బీసీ జర్నలిస్టుల సమావేశం నేడే ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లకిడికపూల్ సెంట్రల్ కోర్ట్ హోటల్ లో నిర్వహించబడునని సీనియర్ జర్నలిస్ట్ శిల్వేరి శ్రీశైలం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావి వర్గమైన జర్నలిస్ట్ లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితులను అధిగమించడానికి జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి పరిస్థితుల్లో సమాజంలో బీసీ జర్నలిస్టుల పాత్ర, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీసీ జర్నలిస్టులు అందరూ హాజరై జయప్రదం చేయాలని సిల్వేరి శ్రీశైలం కోరారు.

# కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలో నుండి బిజెపిలో చేరికలు

- నరేంద్ర మోడీ పాలనలో అభివృద్ధి సాధ్యం
- దేశంలోని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కాయం
- చేవెళ్ల బిజెపి పార్లమెంట్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం





**శంకర్‌పల్లి మే 6 (ప్రజా జ్యోతి)** శంకర్‌పల్లి పట్టణంలో బిజెపి కార్యాలయంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి. బిజెపిలో చేరికలు దాదాపు 500 మందికి పైగా పలు గ్రామాల సర్పంచులు నాయకులు బిజెపి పార్టీలో చేరారు. సోమవారం సాయంత్రం శంకర్పల్లి మండలంలో బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో పొద్దుటూరు కొత్తపల్లి పర్వేద పలు గ్రామాల నుండి టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు యువకులు కు కొండ విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శంకర్పల్లి పట్టణంలోని బి డి ఎల్ చౌరస్తా నుండి శంకర్పల్లి ప్రధాన చౌరస్తా వరకు పలు కాలనీల నుండి ఇంద్రారెడ్డి ప్రధాన చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ షోలో వేలాది సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఏ మండలానికి వెళ్లిన ఈ నియోజకవర్గానికి వెళ్ళిన ప్రజలందరూ బిజెపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలందరూ బిజెపి పార్టీ వైపు చూస్తున్నారు. దీనికి ప్రధాన కారణం నరేంద్ర మోడీ వేవ్ కారణమని దేశంతో పాటు తెలంగాణలో కూడా నడుస్తుందని దీనికి నిదర్శనం ప్రజల ఆదరణలే కారణమని వారు తెలిపారు. మేము పెట్టిన ప్రజాసంకల్పయాత్ర అది పూర్తిగా చేరికల యాత్రగా సాగుతుందని వారు అన్నారు. రెండోసారి రెండు లక్షల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని దేశంలో మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను ఎన్ని ప్రలోభాలు పెట్టిన ప్రజలు నమ్మబోరని బిజెపినీ గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ రత్నం, రాష్ట్ర నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు, రాములు మున్సిపల్ అధ్యక్షుడు సురేష్ మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిజెపి శంకరపల్లి మండల ఇన్చార్జ్ దేవుని పరమేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, రాజేందర్ సింగ్ , రామకృష్ణ ,వివిధ గ్రామాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కారుకు బైకు

# ఢీకొని వ్యక్తి మృతి, మరొకరు పరిస్థితి విషమం

**(ప్రజా జ్యోతి మే06/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ శివారులో గల రామసిపల్లి మైసమ్మ దేవాలయ సమీపంలో మిడ్జిల్ రహదారి పై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కారుకు మిడ్జిల్ నుంచి వస్తున్న బైకు ఎదురుగా వచ్చి ఢీకొనడం జరిగింది. పబ్బతి నరేష్ వయసు 25 సంవత్సరాలు యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా బైరవ పాక పరుశరాములు పరిస్థితి విషమంగా ఉ ఒడడంతో అంబులేసు ద్వారా కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే కారు బెలూన్స్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి ఎమ్మెల్యే తరలించారు.



## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- మంజుల రెడ్డి



**కూకట్ పల్లి, మే 06 (ప్రజా జ్యోతి) :** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని రంజిత్ రెడ్డి సోదరి మంజుల రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్,ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్, పాపిరెడ్డి నగర్ లో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి మద్దతుగా అయన సోదరి మంజుల రెడ్డి, పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు ఇంటింటి ప్రచారంలో పాల్గొని రంజిత్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## చిరుతల మహాభారతం నాటక ప్రదర్శనకు

### ఐదువేల రూపాయలు అందజేసిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి మే06/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో చిరుతల మహాభారతం నాటకం ప్రదర్శించారు. అంతరించి పోతున్న కళలను ప్రోత్సహిస్తూ కళాకారులకు లిబీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ 5,000 ఐదువేల రూపాయలు ఆర్థిక విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులు శ్రీనివాస్ యాదవ్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్, నిరంజన్,మల్లేష్,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాయలకు గుర్రైన పరుశురాములుకు ఆర్థిక సాయం



**(ప్రజా జ్యోతి మే06/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైరపాక పరశురాములు కు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురయ్యారు. వెల్దండ మండల కేంద్రంలోని వెన్నమ్స్ హాస్పిటల్ లో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బైరపాగ పరశురాములు పరామర్శించిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ లు పరమర్శించారు. తలకొండపల్లి సర్పంచ్ పెరుమాళ్ళ లలిత జోతయ్య ద్వారా ఉప్పల ట్రస్ట్ నుంచి 50 వేల రూపాయలు తక్షణ ఖర్చులకోసం అతని భార్య పద్మమ్మ, కుటుంబ సభ్యులు జంగయ్య కు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్, టిఆర్ఎస్ ఆమనగల్ మండల నాయకులు వసుప్పుల సాయిలు, ఇటమోని వెంకటేష్ తదితరులు ఉన్నారు,

# కొండ గెలుపును ఆకాంక్షిస్తు బిజెపి నేతల ప్రచారం



**చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):** కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ బిజెపి నాయకులు చేవెళ్లలో వివిధ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంత్ రెడ్డి పాల్గొని మోడీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీ అందించాలన్నారు. దేశ రక్షణకు బిజెపి పార్టీ కట్టుబడి ఉందన్నారు. మోడీ సంక్షేమ పథకాలు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తాయన్నారు. చేవెళ్ల ప్రజలంతా కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కోరుకుంటున్నారని కొండ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల పని అయిపోయింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను మరిచిందన్నారు. కొండను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువనేత వైభవ్ రెడ్డి, శ్రీనివాస్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు నితీష్ రెడ్డి, మైపాల్ రెడ్డి, బీజేవైఎం పట్టణాధ్యక్షుడు శేఖర్ రెడ్డి, ప్రకాష్, జై సింహారెడ్డి, దామోదర్, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్
- చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం
- ఆరుట్లలో రావుల భాష ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం



**ఇబ్రహీంపట్నం, మే 06 (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరుట్లలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష ఆధ్వర్యంలో గడప గడప తిరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జోరుగా ప్రచారం నిర్వహించారు. పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ ఇతరులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్, బిజెపి పార్టీ లు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు కొత్త పింఛన్లు ఇలా అన్ని వర్గాల వారికి ఏ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరలేదని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో నిత్యవసర ధరలు వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరిచిందన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే 6 గ్యారంటీల పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుట్టి జంగయ్య ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుట్టి కృష్ణ ముదిరాజ్, ఎంఆర్ ఆర్ యువసేన అధ్యక్షుడు రావుల రాఘవ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చిన్ననాటి బాల్యమిత్రులు

– ఇటీవల పిడుగుపాటుకు రెండు ఆవుల మృతి

– పాడి ఆవుల కొనుగోలుకై రైతుకు నగదు అందజేత



**యాచారం, మే 06 (ప్రజాజ్యోతి):** స్నేహానికి ఎప్పుడు అవధులు లేని ప్రేమ అభిమానం ఉంటాయని రెండు పాడి ఆవుల్ని కోల్పోయిన చిన్ననాటి స్నేహితుడిని చిన్న నాటి బాల్యమిత్రులు ఆపదలో ఆదుకొని అండగా నిలిచారు. మండల పరిధిలోని నస్దిక్ సింగారంలో ఇటీవల కురిసిన ఈదురు గాలుల భారీ వర్షానికి పడిన పిడుగుపాటుకు నిరుపేద రైతు నర్సిరెడ్డి రెండు పాడి ఆవులు మృత్యువాత పడ్డాయి. దీంతో ప్రభుత్వం కూడా ఆర్థిక సహకారం అందించకపోవడంతో ఆ రైతుకు దిక్కుతోచని పరిస్థితి నెలకొనడంతో నిరుపేదయైన నర్సిరెడ్డిని తన పదవ తరగతి 1995 – 96 పూర్వ విద్యార్థులు రైతును ఆదుకునేలా ఆపదలో మేమున్నామంటూ రెండు పాడి ఆవుల కొనుగోలు కోసం నగదును అందజేసి మానవత్వం చాటుకున్నారు. బాల్యమిత్రులు హార్దిక సహకారానికి రైతు నర్సిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. పాడి ఆవుల కొనుగోలు చేయడంతో రైతు జీవనోపాధికి భరోసా కలుగుతుందని నర్సిరెడ్డి బాల్య మిత్రులు పేర్కొన్నారు. బాల్యమిత్రులు జయేంద్ర రెడ్డి ,శేఖర్ రెడ్డి , సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, కృష్ణయ్య తదితరులు సహాయ సహకారాలు అందజేశారు.

### దేశ రక్షణ, ప్రజల అభ్యున్నతికి

# బీజేపీని గెలిపించండి: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





**మౌలాలి, మే 6, (ప్రజా జ్యోతి):** దేశ రక్షణ, దేశ ప్రజల అభ్యున్నతే బీజేపీ ధ్యేయమని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నా రు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆమె డివిజన్ పరిధిలోని శారద నగర్ బూత్ నెంబర్ 191 లో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ...దేశం కోసం మరో సారి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీని గెలిపించుకొా ని మరోసారి నరేంద్ర మోదీని ప్రధాని చేసుకుం దామన్నారు. మోదీకి మద్దతుగా, మల్కాజిగిరి అభివృద్ధి కోసం బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించి ఢిల్లీకి పంపిద్దామన్నా రు.దీని కోసం ప్రజలు అందరూ ఈ నెల 13 వ తేదీన జరగబోయే ఎన్ని కలలో ఓటు వేసేందుకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కార్పొరేటర్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ప్రభు గుప్తా, నాయకులు సాయి సురేష్,మహేశ్, శివ, సాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో జోరుగా బీజేపీ నాయకుల ప్రచారం





**మల్కాజిగిరి, మే 6, (ప్రజాజ్యోతి):** మల్కాజి గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించా లని కోరుతూ సోమవారంబీజేపీ నాయకులు మల్కాజిగిరిలో జోరుగాప్రచారం నిర్వహించారు.ఈటల రాజేందర్ కోడలు ఈటల క్షమిత,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీకే మహేష్ , మల్కాజి గిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్,సీనియర్ నేత ఎం.బాలింగం, జిల్లా కో కోశాధికారి జీడి. బాల చందర్ గౌడ్ తదితరులు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పాత మల్కాజి గిరితో పాటు పలు కాలనీలు, బస్తీలలో విస్తృ తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటి ఇంటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.మరొక్కసారి బీజేపీకి అవకాశం కల్పించాలని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. మల్కాజిగిరి లో బీజేపీ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంద న్నారు.మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్య ర్థి ఈటల రాజేందర్ గెలుపు ఖాయమైందని, ఆయనను భారీ మెజారి టీతో గెలిపించి ఎంపీగా ఢిల్లీకి పంపాలనే ఏకైక లక్ష్యంతో గడప గడపకు ప్రచారం వేగవంతం చేశా మని తెలిపారు. ఈ కార్య క్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో 'బీజేపీ'దే గెలుపు: మేకల మోహన్ యాదవ్





**మౌలాలి, మే 6 (ప్రజాజ్యోతి):**మల్కాజిగిరిలో బీజేపీ పార్టీ దే గెలుపు అని బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు మద్దతుగా ఓల్డ్ మౌలా లి, ప్రశాంత్ నగర్ కాలనీలలో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈనెల 13న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికలలో కమలం గుర్తుపై ఓటు వేసి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించా లని ఓటర్లను అభ్యర్థిం చారు. బిజెపికి ఒక్క అవకాశం కల్పించి మల్కా జిగిరి పార్లమెంట్ నియోజ కవర్గం అభివృద్ధికి సహక రించాలని ఆయన కోరా రు. ఈ ఎన్నికల్లో బిజెపి 400 స్థానాలను గెలువ బోతుందని జోస్యం చెప్పా రు. తెలంగాణ రాష్ట్రంలో 8 నుంచి 12 స్థానాలలో బీజేపీ ఎంపీ అభ్యర్థులు గెలవబ–ోతున్నారని సర్వే లు వెల్లడించాయని, దీని లో మల్కాజిగిరి ఉందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయ కులు సురేష్,మధు, చంద్ర మౌళి, వేణు,రాజు, మేకల దీప్తి, అర్చన, స్వరూప, ప్రవళిక, గణేష్, అర్జున్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కూలీలకు 400 రూ.ల కూలీని అందిస్తాం

– మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గిరిజ షట్కార్



**కామారెడ్డి జిల్లా దోమకొండ, 6 మే ( ప్రజా జ్యోతి) .** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 కూలిన అందిస్తామని మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ కుమార్తె గిరిజా శెట్కార్ అన్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలను కలిసి నాయకురాలు మాట్లాడారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం లో రోజువారి కూలి ఎంత వస్తుందని ఆమె కూలీలను అడిగి తెలుసుకున్నారు. అందుకు ప్రతిరోజు 100 నుండి 120 రూపాయలు మాత్రమే తమకు కూలీలు వస్తుందని చెప్పడంతో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒక్కొక్క కూలికి రోజువారిగా 300 రూ. ల కూలీ చెల్లించవలసిన అవసరం ఉందన్నారు. ఆకాశాన్నంటిన నిత్యవసర ధరల దృష్ట్యా పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను పార్టీ చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఉపాధి కూలీలకు రోజువారి 400 కూలీ అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తమ వంతు కృషి చేస్తుందని ఆమె హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో ఉన్న హామీలన్నీ త్వరలోనే నెరవేరుస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పలు ప్రజా సంక్షేమ పథకాలపై ఆమె కూలీల వద్ద గుర్తు చేశారు. ముఖ్యంగా 15 ఆగస్టు 2024 లోపుగా 2 లక్షల రుణమాఫీని రైతులకు అందిస్తామన్నారు. కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నల బ్యాంక్ ఖాతాలో రేపటినుండే నష్టపరిహారం ప్రభుత్వం వేనున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రయ్య గారి అనంతరెడ్డి, జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, జిల్లా కార్యదర్శి తాటిపల్లి శ్రీకాంత్, నాయకులు రామస్వామి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పన్యాల నాగరాజు రెడ్డి, సింగిల్ విండో, రైతుబంధు మాజీ అధ్యక్షులు రావులపల్లి నర్సారెడ్డి , జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యుడు శంకర్ రెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ ఐరని నరసయ్య , మాజీ ఎంపీపీ కొట సదానందా, ఎంపీటీసీ నిమ్మశంకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, నాయకులు పోతుల రాజు, రమేష్ , పిన్నం నాగేంద్ర వర్మ , ఎర్ర కాశీనాథం , గోపాల్ రెడ్డి , అశోక్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి మే 6 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం స్థానిక శాసనసభ్యులు మదన్మోహన్ ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజలకు దాహం తీర్చేందుకు ప్రతి సంవత్సరం స్థానిక మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తన సొంత ఖర్చులతో గత 21 సంవత్సరాలు నుంచి అంబలి కేంద్రాన్ని ఉచితంగా ఏర్పాటు చేస్తారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ%ొ% పట్టణ కేంద్రంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గత 21 ఏళ్ల నుంచి ప్రతి వేసవి కాలంలో ఉచిత అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంబలి ఆకలితో ఉన్నవాడి కడుపు నింపుతుందని అలాంటి అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఆకలి దప్పికలు తీరడం జరుగుతుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాలని ఎమ్మెల్యే మదన్మోహన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, జడ్పిటిసి ఉషా గౌడ్, మాజీ జెడ్పిటిసి సామెల్, నాయకులు ఆరీఫ్, తిరుపతి , గఫార్, తదితరులు పాల్గొన్నారు.

